వైఎస్ఆర్
కడప-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 03 నవంబర్ 2025

## శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి శిలా మూర్తికి క్షీరాభిషేకం..

బ్రహ్మంగారిమఠం నవంబర్ 02 ప్రభాతవార్త



భూత భవిష్యత్ వర్తమాన కాల జ్ఞానాన్నీ రచించిన శ్రీ గోవింద మాంబ సమేత శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి 417వ జయంతి మహోత్సవాలు దేవాదాయశాఖ కమిషనర్ రామ చంద్రమోహన్ ఆదేశాల మేరకు నిర్వస్తున్నామని మఠం మెనేజర్ ఈశ్వరాచారి తెలిపారు. ఉదయం రెండు రోజుల పూజలు చేసిన 417 కలిశాలను మహిళలు నెత్తిన పెట్టుకొని మఠం మాడ వీధుల్లో ఊరేగింపుగా అశేష జనవాహిని మధ్య పార్కులో వున్నా శ్రీ వీరబ్రహ్మేంద్ర శిలామూర్తికి క్షీరాభిషేకం చేసిన పూర్వపు మఠాధిపతి కుమారులువెంకటాద్రి స్వామి, వీర భద్రయ్య స్వామి, వీరం భట్లాయ్య స్వామి, దత్తాత్రేయ స్వామి వారి ధర్మపత్నిలతో పార్కు నందు ప్రతిష్టించిన శ్రీ స్వామివారి శిలామూర్తికి తీసుకువచ్చిన పంచామృతాలతో పాలు పెరుగు నెయ్యి గంధం విభూది లతో స్వామి విగ్రహం వద్ద అభిషేకం చేసి,పూజలు నిర్వహించారు. శ్రీ గోవింద మాంబా సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి కళ్యాణం మహోత్సవం అంగరంగ వైభవంగా పూర్వపు మఠాధిపతి కుమారులు, వారి ధర్మపత్నిలు మరియు శాశ్వత ఉభయ దాతలు, తాత్కాలిక ఉభయ దాతలు మహిళలు భక్తులు పుర ప్రజలు పాల్గొన్నారు.

## సాధు కొండపై శివలింగానికి ప్రత్యేక పూజలు

తంబళ్లపల్లె నవంబర్ 2 ప్రభాతవార్త ః



మండల కేంద్రం సమీపంలోని మల్లయ్య కొండల సమూహంలో భాగంగా సాదుకొండపై సోమవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా శివలింగానికి ప్రత్యేక పూజలు జరుగుతాయని కాన మండలంలోని శివ భక్తులు తరలి రావాలని నిర్వాహకులు తెలిపారు. సాధు కొండలో శివుని లింగం తో పాటు అక్కడ వెలసిన మహా నంది విగ్రహానికి సాంప్రదాయబద్ధంగా స్వామికి ప్రత్యేక పూజలు, ధూప దీప నైవేద్యాలు, కర్పూర హారతులు సమర్పించి శివ భక్తుల శివ నామ సంకీర్తనలు, భజన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.

# భాషా, సాహిత్య సంపద పరిరక్షణ బాధ్యత అందరిదీ







కడప, నవంబర్ 2 ప్రభాతవార్త :

భాషా, సాహిత్య సంపదను భావితరాలకు వారసత్వ సంపదగా అందించాల్సిన బాధ్యత.. అందరిపై ఉందని భారత మాజీ ఉప రాష్ట్రపతి, పద్మవిభూషణ్ పురస్కార గ్రహీత వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. రెండు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా.. ఆదివారం ఉదయం కడప సి.పి.బ్రౌన్ సాహిత్య పరిశోధన గ్రంథాలయాన్ని భారత మాజీ ఉప రాష్ట్రపతి, పద్మవిభూషణ్ పురస్కార గ్రహీత ఎం. వెంకయ్యనాయుడు సందర్శించారు. ఆయనతో పాటు రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు డా. జస్టిస్ వెంకట జ్యోతీర్మయి ప్రతాప, కడప జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, వైవియూ విసి.ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్, కేంద్ర సాహిత్య ఆకాడమీ పురస్కార గ్రహీత ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి, శతావదానులు డా. మెడసాని మోహన్, రేవూరి అనంత పద్మనాభ, 20 లక్షల పుస్తకాలను సేకరించిన అంకె గౌడ, ఆకాశవాణి పూర్వపు సంచాలకులు, గుమ్మడి గోపాలకృష్ణ, ఎస్బిఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ హేమ, జానుమద్ది సాహితీపీఠం నిర్వాహకులు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు సిపి బ్రౌన్ భాషాపరిశోధన కేంద్ర గ్రంథాలయ భవనంలోని జనుమద్ది సాహితీ పీఠం, గ్రంథాలయంలోని అన్ని విభాగాలను సందర్శించి గ్రంథ పరిమళాన్ని ఆస్వాదించారు. ముందుగా యోగి వేమన విశ్వవిద్యాలయం అనుబంధంగా ఉన్న సి.పి.బ్రౌన్ బాషా పరిశోధనా కేంద్రంలో.. జానుమద్ది సాహితీపీఠం వారి సౌజన్యంతో ప్రతిష్టించిన తెలుగు సూర్యుడు, తెలుగు భాషా సముపార్జకుడు చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ విగ్రహాన్ని పరిశీలించిన అనంతరం సి.పి.బ్రౌన్ పరిశోధన కేంద్రంలో ఏర్పాటు చేసిన ఛాయాత్రాలను ఒక్కొక్కటిగా తిలకించారు. అంతేకాకుండా గ్రంథాలయంలో నిక్షిప్తం చేసిన అమూల్యమైన, వెలకట్టలేని పురాతన తాళపత్ర గ్రంథ నిధిని, పరిశోధనా గ్రంథాలను, పలు రకాల గ్రంథాలను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలుగు బాషా సాహితీ సౌరభంలో మణి దీపంలా వెలుగొందుతున్న సి.పి.బ్రౌన్ బాషా పరిశోధనా కేంద్రాన్ని సందర్శించడం తనకు చాలా సంతృప్తినిచ్చిందన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం అనుబంధంగా ఉన్న సి.పి.బ్రౌన్ బాషా పరిశోధనా కేంద్రం విస్తరణాభివృద్ధికి, యూనివర్సిటీ భాషా పరిశోధక యంత్రాంగం చేస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. అనంతరం.. ఆదరణ, ఔన్నత్యాన్ని కోల్పోయే స్థితిలో ఉన్న తెలుగు భాష సాహిత్యాన్ని.. పునర్లిఖించిన ఆంగ్లేయ సాహితీ శిఖరం "చార్లెస్ ఫిలిప్ బ్రౌన్" అని ఆయన సేవలు తెలుగు భాషా సాహితీవేత్తలకు ఆదర్శనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, కే ఎంసి కమిషనర్ మనోజ్‌రెడ్డి, బ్రౌన్ గ్రంథాలయ సలహామండలి సభ్యులు జానమద్ది విజయ భాస్కర్, బ్రౌన్ గ్రంథాలయ సంచాలకులు డా. జి. పార్వతి, లైబ్రరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆదివారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప్ దేవుని కడప శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారిని మరియు దేవుని కడప శివాలయంలో శివుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె వెంట ఇంచార్జ్ డిస్ట్రిక్ట్ జడ్జి జి రమేష్ కుమార్ మరియు ఇతర జడ్జిలు ప్రవీణ్ కుమార్, ప్రత్యూష మరియు ఈశ్వర్ దేవాంగ ఉన్నారు.

### యువతకు విద్యతో పాటు

## క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు సాధ్యం

పీలేరు, నవంబర్ 2 ప్రభాతవార్త:



జిల్లా ఎస్పీ ధీరజ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

పోటీ ప్రపంచంలో యువత విద్యతో పాటు క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని ఎస్పీ ధీరజ్ అన్నారు. ఆదివారం స్థానిక జీవీఎస్సీఎస్ క్రీడా మైదానంలో జిల్లా పోలీసుల అధ్వర్యంలో ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. ఈ క్రికెట్ మ్యాచ్లో రాయచోటి హెడ్ కోటర్. పోలీస్ క్రికెట్ టీం, మదనపల్లె డివిజన్ పోలీస్ క్రికెట్ టీంలు తలపడ్డాయి పోటీపోటీగా జరిగిన ఈ క్రికెట్ మ్యాచ్లో రాయచోటి హెడ్ కోటర్ పోలీసు క్రికెట్ టీంకు సారధ్యం వహించిన ఎస్పీ టీం విజయం సాధించింది. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, క్రికెట్ కోచ్ సునీల్ కుమార్ క్రికెట్ మ్యాచ్కు విచ్చేసిన ఎస్పీని శాలువ, మెంమోటోను అందించి సత్కరించారు. గ్రామీణ ప్రాంతమైన వాల్మీకిపురంలో ఇంతపెద్దక్రికెట్ మైదానంతో పాటు ఇక్కడ క్రికెట్లో యువతకు శిక్షణ ఇస్తుండడం, క్రికెట్ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న శ్రీధర్ కుమార్, సునీల్ కుమార్లను ఎస్పీ అభినందించారు. అనంతరం స్థానిక పోలీసు స్టేషన్, సర్కిల్ కార్యాలయాలను ఎస్పీ తనిఖీ చేశారు. పెండింగ్ కేసుల త్వరిత గతిన పరిష్కారమయ్యే విధంగా చర్యలు చేపట్టాలని పోలీసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె డీఎస్పీ మహేంద్ర, స్పెషల్ బ్రాంచి సీఐ రాజారమేష్, సీఐ రాఘవరెడ్డి, ఎస్సైలు చంద్రశేఖర్, జహీర్, అన్సర్బన్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి అయ్యప్ప స్వాములకు భిక్ష





. రాజంపేట, నవంబర్ 2 ప్రభాతవార్త

రాజంపేట పట్టణంలో జాతీయ రహదారిలోని మణికంఠ నగర్ లో వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో కార్తీక సోమవారం నుంచి స్వాములకు రాత్రివేళ భిక్ష ఏర్పాటు చేసేందుకు ఆలయ పాలకవర్గం నిర్ణయం తీసుకుంది. ప్రతి సంవత్సరం మండల పూజ ప్రారంభం అయ్యే నవంబర్ 16 నుండి స్వాములకు భిక్ష ఏర్పాటు చేసే కార్యక్రమం ప్రారంభం అయ్యేది. అయితే ఈ సంవత్సరం అది కార్తీకమాసం రెండు వారాలు ముందుగా ప్రారంభం కావడంతో భక్తులకు సౌకర్యంగా ఈనెల 3 నుంచి రాత్రివేళ భిక్ష ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆలయ పాలకమండలి అధ్యక్షుడు పాల ప్రకాష్ తెలిపారు. మండల పూజలు ముగిసే వరకు స్వాములకు రాత్రివేళ భిక్ష కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. అయ్యప్పస్వామి ఆలయంకు వాటర్ ఫిల్టర్ వితరపట్టణ శివార్లలోని మణికంఠ నగర్ లో వెలసి ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం కు శ్రీ కృష్ణ అన్నదాన ట్రస్ట్(కువైట్) అధ్యక్షులు ఇండ్లూరు వజ్ర శేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు చేజర్ల రామకృష్ణమ రాజు, కార్యదర్శి రమణయ్య , ఉప కార్యదర్శి ఏదోటి నాగేశ్వరరావు నాయుడు, కోశాధికారి గడ్డం వీరనారాయణ రాజులు 55 వేల రూపాయలు విలువచేసే ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్ ను వితరణ చేశారు. ఈ వితరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని రాజంపేట రూరల్ సిఐ బివి రమణ ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్ ను ప్రారంభించారు. ముందుగా ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్ కు ఆలయ ప్రధాన అర్చకులు కొత్తపల్లి రాఘవేంద్ర శర్మ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన బివి రమణను ఆలయ కమిటీ అధ్యక్షులు తుమ్మలపెంట బాల ప్రకాష్ ఆధ్వర్యంలో ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు.. ఈ సందర్భంగా సిఐ రమణ మాట్లాడుతూ దేవస్థానములకు వాటర్ ఫిల్టర్ వితరణ చేయటం ఎంతో పుణ్యమన్నారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి దేవస్థానం కమిటీ అధ్యక్షులు తుమ్మలపెంట పాల ప్రకాష్, కోశాధికారి రాఘవరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, ప్రతినిధులు కే దాము ఆచారి, జెసిబి సుధాకర్, పులి కృష్ణ, ఎస్ మల్లికార్జున, నందలూరు రవీంద్రనాథ్ రెడ్డి, కొల్లం రజనీకాంత్ రెడ్డి, రాంనగర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ ఓంకార క్షేత్ర అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో

## కార్తీక మాస ప్రత్యేక పూజలు



బద్వేల్ అర్బన్, నవంబర్ 2, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీ ఓంకార క్షేత్ర అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక మాస ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 6 గంటలకు అనంతగిరి క్షేత్ర ఆలయ ప్రాంగణంలో మృత్యుంజయ స్వామికి రుద్రాభిషేకము విశేష పూజలు నిర్వహించబడినవి. అదేవిధంగా శ్రీ ఓంకార క్షేత్రము గిరి మీద పార్వతీ పరమేశ్వరుల రూపాలను, శివలింగము నందీశ్వరుల రూపాలకు విశేషమైన పూజలు నిర్వహించడం జరిగినది. అనంతగిరి క్షేత్ర ఆలయాల ప్రాంగణంలో ఉదయం 9 గంటల నుండి శ్రీ కరి నృత్యాలయం కళ్యాణి బృందం చే భరతనాట్యం, కూచిపూడి నాట్య ప్రదర్శనలు నిర్వహించారు. ముఖ్యంగా శివ కళ్యాణం ఘట్టం ప్రదర్శన భక్తులను అలరించాయి. అనంతరము స్వామి తురి యానంద సరస్వతి గారు చిన్మయా మిషన్ అధ్యక్షులు లలిత పంచాయతన దేవాలయం కడప వారు ఆధ్యాత్మిక ప్రవచనం ఇవ్వడం జరిగినది. ఇందులో భాగంగా స్వామి వారు కార్తీక జ్యోతి ప్రాముఖ్యత సనాతన ధర్మం మానవ జీవన విధానం గురించి చాలా వివరించారు తదనంతరము హిందూ బంధువుల కార్తీక వనభోజన కార్యక్రమము నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, రాష్ట్రీయ స్వయంసేవక సంఘ సభ్యులు, శ్రీ బద్దెన కళా పీఠం సభ్యులు, బద్వేల్ పట్టణంలోని అన్ని సామాజిక వర్గాల సంఘాల సభ్యులు, రామకృష్ణ సేవా సమితి సభ్యులు, పట్టణంలోని ప్రముఖులందరూ పాల్గొన్నారు.

### హిందువుల బైక్ ర్యాలీ;



కార్తీకమాసం పురస్కరించుకొని ఆదివారం బద్వేల్ ఓంకార క్షేత్ర అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక హిందువుల బంధువుల వనభోజన మహోత్సవం పురస్కరించుకొని ఆదివారం ఉదయం 9 గంటలకు నెల్లూరు రోడ్డులోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి పలువురు హిందువులు ఆధ్వర్యంలో బైకులకు ఓంకారం జండాను కట్టి అక్కడ నుండి బైక్ ర్యాలీ నిర్వహించారు .ఓంకార క్షేత్రం వరకు జై హనుమాన్, జై శ్రీరామ్ అంటూ ప్రత్యేక డీజే తో నినాదాలు చేస్తూ బైకులతో తరలి వెళ్లారు, బద్వేల్ పట్టణంలో మొట్టమొదటిసారిగా పలువురు హిందువుల అందరూ ఒక చోటికి చేరుకొని కలిసి వనభోజన మహోత్సవానికి అవసరమైన ఏర్పాట్లను పలుడు దాతల సహాయ సహకారాలతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశేష సంఖ్యలో పాల్గొని వనభోజన మహోత్సవాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కె వి సుబ్బారావు, పెద్దిరెడ్డి సతీష్ రెడ్డి, రామకోటి రాజు, సాంబశివారెడ్డి, పెద్ది సుధాకర్, యర్రం రెడ్డి, ఏపీయూజేడబ్ల్యూజే యూనియన్ అధ్యక్షులు వెంకటేష్, కిషోర్, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, బిజెపి నాయకులు అశోక్ రెడ్డి, రఘురామి రెడ్డి, దద్దం వెంకటేశ్వర్లు, వెంకటసుబ్బయ్య, ఆవుల శేఖర్, భార్గవ్, శివసాయి, వెంకట్, సురేష్, ఆడిటర్ వెంకటేష్, వెంకటయ్య, సంజీవరెడ్డి తో పాటు పలువురు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.



## మహిళల వరల్డ్ కప్‌లో గెలవాలని పూజలు





రాజంపేట, నవంబర్2 ప్రభాతవార్త

మహిళల వరల్డ్ కప్ లో భారత్ గెలవాలనీ అందులో గ్రామ దేవత గంగమ్మ తల్లికి తెలుగుదేశం పార్టీ రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేయించారు. ఆదివారం సాయంత్రం ప్రారంభమైన ఇండియా వర్సెస్ సౌత్ ఆఫ్రికా ఉమెన్స్ టీం వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ కు ముందు భారత్ విజయం సాధించాలని నందలూరు చెరువు ఒడ్డున వెలసిన అనంతపుర అమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేయించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, క్రికెట్ అభిమానులు పాల్గొన్నారు.

## మట్టిలో పూడ్చిపెట్టిన మృతదేహం వద్ద అమానుషం

### ఆత్మలతో మాట్లాడే శక్తి ఉందంటున్న గోవిందు

మదనపల్లె క్రైమ్, నవంబర్ 2 ప్రభాతవార్త.



శవాన్ని వెలికితీసిన దృశ్యం

ప్రజలు ఉలిక్కిపడేలా చేసిన ఓ అమానుష ఘటన ఆదివారం మదనపల్లి పట్టణంలో చోటుచేసుకుంది. ఆత్మలతో మాట్లాడగలను అనే ఒక యువకుడు చేసిన పనికి ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. మరో రాష్ట్రంకు చెందిన గోవిందు ఆత్మలతో మాట్లాడే శక్తి ఉందంటూ కొన్ని క్షుద్ర పూజలకు పాల్పడే వాడని తెలిసింది. గత కొద్ది రోజుల క్రితం గోవిందు చిన్నాన్న మహేష్ అనారోగ్యంతో మృతి చెందాడు. అయితే తన చిన్నాన్న ఆత్మతో మాట్లాడాలని భావించిన మహేష్ ఇటీవలే మరణించిన మృతదేహం కోసం వెతుకులాట ప్రారంభించాడు. ఈ క్రమంలో మదనపల్లికి చెందిన దిలీప్ రావు శనివారం అనారోగ్యంతో మృతి చెందాడు. దిలీప్ రావు మృతదేహంకు కుటుంబ సభ్యులు అంత్యక్రియలు పూర్తిచేసి పట్టణ శివారులోని అంకిశెట్టిపల్లికి వెళ్లే మార్గంలో పూడ్చిపెట్టి, తీరని దుఃఖంతో ఇంటికి చేరుకున్నారు. అంతా ముగిసిందనుకున్న సమయంలో గోవిందు ఆదివారం ఉదయం మృతదేహాన్ని వెలికితీయటానికి ప్రయత్నిస్తుండగా గమనించిన కుటుంబ సభ్యులు అడ్డుకొని వారించారు. దీంతో అక్కడినుంచి వెళ్లిపోయిన గోవిందు ఆదివారం మధ్యాహ్నం తిరిగి అక్కడికి చేరుకొని మట్టిలో పూడ్చిపెట్టిన మృతదేహాన్ని వెలికితీసాడు. గమనించిన కుటుంబ సభ్యులు, స్థానికులు గోవిందను శతకబాది తాలూకా పోలీసులకు అప్పగించారు. పోలీస్ విచారణలో కొద్దిరోజుల క్రితం మరణించిన తన చిన్నాన్న మహేష్ ఆత్మతో మాట్లాడటానికి, అప్పుడే మరణించిన దిలీప్ రావు ఆత్మ తనకు కావాలని అందుకే ఆ మృతదేహాన్ని వెలికి తీయడానికి ప్రయత్నించానని చెప్పినట్లు సమాచారం. పూడ్చిపెట్టిన భౌతిక కాయాన్ని ఇలా అగౌరవపరచడం మంచిది కాదంటూ స్థానికులు చర్చించుకుంటున్నారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గోవిందు నిజంగా ఆత్మలతో మాట్లాడే శక్తి ఉన్నట్లు చెప్పుకున్నాడా, లేక తీవ్రమైన మానసిక సమస్యలతో బాధపడుతున్నాడా అనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు.



నిందితున్ని అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

## మాజీ మంత్రి జోగి రమేష్ చట్టానికి అతీతుడా?

### రాష్ట్ర మాజీ డైరెక్టర్ వెంకట నర్సయ్య

రాజంపేట, నవంబర్ 2 ప్రభాతవార్త



చట్టం ముందు బిసి కార్డు పనిచేయదనిమాజీ మంత్రి వైఎస్ఆర్సిపి నాయకుడు జోగి రమేష్‌ను నకిలీ మద్యం కేసులో సిట్ అధికారులు, అన్ని ఆధారాలు సేకరించిన తర్వాతే అరెస్ట్ చేయడం జరిగిందని రాష్ట్ర కల్లుగీత కార్మికుల సహకార ఆర్థిక సంస్థ మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మంత్రి పదవి కోసం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇంటిపై రౌడీ మూకలను వేసుకొని దండ యాత్ర చేసినట్లుగా దాడి చేసిన జోగి రమేష్ పై అప్పటి జగన్ రెడ్డి ప్రభుత్వం కనీసం కేసు కూడా నమోదు చేయలేదనే విషయం వైఎస్ఆర్ సీపీ నాయకులు బుద్ధి తెచ్చుకుని గ్రహించాలని అన్నారు. జోగి రమేష్ దండయాత్రకు సంతోషించిన జగన్ రెడ్డి తన మంత్రివర్గంలో మంత్రిగా చేర్చుకున్నారని ఈ విషయాన్ని రాష్ట్ర ప్రజలందరూ చూశారని అన్నారు. ఈరోజు నకిలీ మద్యం కేసులో ఏ వన్ గా ఉన్న జనార్దన్ రావు ఇచ్చిన స్టేట్మెంట్ మేరకు ఆధారాలు అన్ని సరి చూసుకున్న తర్వాతే నోటీస్ ఇచ్చి అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. జోగి రమేష్ తన సామాజిక వర్గానికి కాకుండా రాష్ట్రస్థాయి బిసి నాయకుడుగా ఫోకస్ చేస్తూ, వైఎస్ఆర్సిపి పార్టీ బిసి కార్డు ప్రయోగాన్ని ప్రజలపై ప్రయోగించి బీసీ సామాజిక వర్గాన్ని రెచ్చగొట్టాలని చూడడం నీతి బాహ్యమైన వైయస్సార్ పార్టీ రాజకీయాలకు నిదర్శనం అన్నారు. ఈడిగ, గౌడ, శెట్టిబలిజ, సామాజిక వర్గాల పైన జోగి రమేష్ కు ఎలాంటి పేటెంట్ హక్కు లేదని తీవ్రంగా విమర్శించారు. అమర్నాథ్ గౌడ్ అనే బాలుడిని వైయస్సార్ పార్టీకి చెందిన వెంకటేశ్వర రెడ్డి, మరికొందరు దారుణంగా హత్య చేస్తే, కనీసం జరిగిన అక్రమాన్ని ఖండించకుండా, ఈ పెద్ద మనిషి జోగి రమేష్ కానీ , ప్రస్తుతం మాట్లాడుతున్న వైయస్సార్ పార్టీ బీసీ నాయకులు ఏ మూల కూర్చున్నారో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని ఆయన అన్నారు. గురువింద గింజ తన నలుపు తాను ఎరుగునట్లుగా బీసీ కార్డును అక్రమంగా ఉపయోగించాలని చూస్తున్న వైఎస్సార్ పార్టీ దివాలాకో రు రాజకీయాలకు కాలం చెల్లిందని ఆయన అన్నారు. స్థిరంగా ఉన్న రాష్ట్ర రాజకీయాల్లో అలజడి రేపాలనే దురుద్దేశంతో జోగి రమేష్ రూపొందించిన కుట్రలో తనకు తాను ఇరుక్కుపోయారని కొమరా వెంకట నరసయ్య విమర్శించారు.

## ఆసుపత్రి కార్మికులకు అందని వేతనాలు

కలికిరి, నవంబరు 2, ప్రభాతవార్త:
కలికిరి ప్రభుత్వాసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులకు గత 4 నెలల నుంచి వేతనాలు కాంట్రాక్టర్ ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్య చర్యలు తీసుకునేందుకు కనీసం కాంట్రాక్టర్ పరికరాలు తీసి ఇవ్వకపోవడంతో ఆసుపత్రిలో పారిశుద్ధ్యం పడకేసింది. ఈ సమస్యలపై కాంట్రాక్టర్‌కు తెలియజేయాలన్నా ఆయన ఫోన్‌లో కూడా స్పందించిన పాపాన పోలేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కలికిరి ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ స్థాయి అధికారి కూడా ఫోన్ చేసినా స్పందించడం లేదనే ఆరోపణలున్నాయి. కాంట్రాక్టర్ పక్క జిల్లాలో ఉంటూ కలికిరి ఆసుపత్రి వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. అసలే చాలీ చాలని జీతంతో కుటుంబ పోషణ కష్టతరంగా మారిందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా జిల్లా కలెక్టర్ స్పందించి కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకొని తమకు వేతనాలు అందేలా చూడాలని కార్మికులు కోరుతున్నారు.

## కోటి సంతకాల సేకరణ



పోరుమామిళ్ల రూరల్, నవంబర్ 2 ప్రభాతవార్త:
స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద చిత్త రవి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న కోటి సంతకాల కార్యక్రమానికి ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి, పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి, బూత్ కన్వీనర్ కల్లూరి రమణారెడ్డి , మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలు నిర్ణయం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని వారికి ఉచితంగా వస్తున్నటువంటి వైద్య విద్యను ప్రైవేటీకరణ చేసి పెత్తందారులకు మెప్పు పొందేల చేస్తున్నటువంటి ఈ కార్యక్రమాన్ని ప్రజలు ఎప్పటికీ క్షమించరని ఈ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని జగన్మోహన్ రెడ్డి గవర్నమెంట్ వచ్చిన వెంటనే ఈ ఒక్క నిర్ణయాన్ని ఖచ్చితంగా రద్దు చేస్తామని, వీటికోసం ఎంత దూరమైనా మేము పోరాడుతామని దానికి ప్రజలందరి మద్దతి ఇచ్చి ఈ కోటి సంతకాల కార్యక్రమం ఎక్కడ జరిగితే అక్కడ సంతకాలు పెట్టి వాటిని మేము గవర్నర్ కి అందజేసి దుశ్చార్యమైన కార్యక్రమాన్ని ఆపదానికి సావశక్తుల ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, రాష్ట్ర యువజన సంయుక్త కార్యదర్శి చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, పోరుమామిళ్ల అబ్జర్వర్ ఓ. ప్రభాకర్ రెడ్డి, చెన్ను రాజశేఖర్, తులసి సురేష్, రుద్రవరం నాగేంద్రప్రసాద్, చాపాటి నారాయణరెడ్డి, ఆదిబోయిన కొండయ్య, ఎంపిటిసి మహబూబ్ పీరాచెన్నారెడ్డి, బాల నరసింహుల చారి బైరెడ్డి జగదీష్ రెడ్డి, చపాటి సాయి నారాయణ రెడ్డి, మహబూబ్ బాషా లు పాల్గొన్నారు.

## పీలేరులో కంచి కామకోటి పీఠాధిపతి

పీలేరు, నవంబర్ 2 ప్రభాతవార్త:



కంచి కామకోటి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ జయేంద్ర సరస్వతి స్వామికి పీలేరులో ఘన స్వాగతం లభించింది. ఆదివారం కడప నుంచి తిరుపతికి వెళుతున్న స్వామీజీని మార్గం మధ్యలోని పీలేరులో స్థానికులు అత్యంత భక్తిశ్రద్ధలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామీజీ భక్తులకు దర్శన భాగ్యంతో పాటు పండ్లు, కుంకుమ, విభూది, ఆశీర్వాదాలు అందించారు. ఈ కార్యక్రమములో పీలేరు బ్రాహ్మణ సంఘు అధ్యక్ష, కార్యదర్శులు తెనాలి శేషగిరిరావు, ఉద్యా ఫణీంద్ర శర్మ, సంఘు సభ్యులు విరూపాక్షం కాశీనాథ్, సూత్రం కిరణ్ కుమార్ శర్మ, ఆలూరు నాగేశ్వర శర్మ, విరూపాక్షం శ్రీనివాస శాస్త్రి, తెనాలి రామ సుబ్రహ్మణ్యం, కృష్ణప్రసాద్ శర్మ, దుర్గాగ్యాస్ ఏజన్సీస్ అధినేత అమరేంద్ర నాయక్, వారణాసి మోహన్ రెడ్డి, భక్తులు తెనాలి రీతు, తదితరులు పాల్గొన్నారు.

## కాశీబుగ్గ భక్తుల మృతికి కొవ్వుతులతో నివాళి



కొవ్వుత్తులతో కాశీ బుగ్గ మృతులకు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

పీలేరు నవంబర్ 2 ప్రభాతవార్త:
శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిసలాటలో మృతి చెందిన భక్తుల మృతికి పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఆదివారం రాత్రి స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మృతి చెందిన భక్తులకు ప్రభుత్వం రూ. 25 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, అలాగే గాయపడిన వారికి రూ. రెండు లక్షలు చొప్పున ఆర్థిక సాయం అందించాలని కోరారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఆలయాల్లో తరచుగా తొక్కిసలాటలు, భక్తుల మరణాలు చోటు చేసుకుంటున్నాయని, పర్వదినాలలో భద్రతా చర్యల వైఫల్యాలతోనే ఇలాంటి దుర్ఘటనలు జరుగుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు పులి శివారెడ్డి, నియోజకవర్గ బీసీ విభాగం అధ్యక్షుడు నీళ్ల భాస్కర్, జిల్లా టెలికాం సభ్యుడు శ్రీధర్ రాయల్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్, లీగల్ విభాగం అధ్యక్షుడు అశోక్ కుమార్ రెడ్డి, నాయకులు సురేష్ కుమార్ రెడ్డి, మదనమోహన్ రెడ్డి, చలపతి, మహబూబ్ బాషా, చికెన్ మస్తాన్, సైపుల్లా, సమీ, టైలర్ బాషా, శ్రీనివాసులు, కృష్ణారెడ్డి, శేఖర్ నాయుడు, రఘు, రవి, సుధాకర్, వెంకటస్వామి, అమిన్ పీర్, జాకీర్. తదితరులు పాల్గొన్నారు.

## వేంపల్లి చైతన్య పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు మోటివేషనల్ క్లాస్

వేంపల్లి: నవంబర్:02 ప్రభాతవార్త
వేంపల్లి శ్రీ చైతన్య హైస్కూల్‌లో ఆదివారం 10వ తరగతి విద్యార్థులకు మోటివేషనల్ క్లాస్‌ఆ పాఠశాల కరెస్పాండంట్ చక్రపాణి రెడ్డి ఆధ్యారంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి రచయిత, సైకాలజిస్ట్, మోటివేషనల్ స్పీకర్ బి. సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ప్రేరేపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ జీవిత లక్ష్యాలను సాధించడానికి కలలు, కృషి, బాధ్యత, నిబద్ధత ఎంత ముఖ్యమో వివరించారు. రాబోయే 2025-26 విద్యా సంవత్సరం పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడానికి అవసరమైన కఠినమైన శ్రమ, సమయపాలన, పద్ధతి ప్రకారం చదువుకోవడం వంటి అంశాలపై విద్యార్థులను ప్రేరేపించారు. అలాగే సమాజంలో ఉన్న అజ్ఞానాన్ని తొలగించడానికి విద్య ఎంత అవసరమో, విద్యార్థి దశలో ప్రతి క్షణాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల విద్యా ప్రగతికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు పాఠశాల యాజమాన్యం చేస్తున్న కృషిని గుర్తు చేశారు.



## మంచి కంటి చూపు భవిష్యత్తుకు భరోసా లాంటిది




వేంపల్లి; నవంబర్ 02 ప్రభాతవార్త:
కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారంగా వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఆధ్వర్యంలో తంగేడుపల్లె లో జరుగుతున్న ప్రత్యేక శిబిరంలో ఐదవ రోజు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగిందని ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం. ఓబుల్ రెడ్డి తెలియచేశారు. ఈ సందర్భంగా యోగివేమన యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వెంకటరామిరెడ్డి క్యాంపును దర్శించి మంచి కంటి చూపు భవిష్యత్తుకు భరోసా లాంటిదని, ఇటువంటి క్యాంపును ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాలి భాగస్తులగుట ఎంతో సంతోషదాయకమని, ఇటువంటి కార్యక్రమాలు ఇంకా ఎక్కువగా చేపట్టి గ్రామీణ ప్రాంత ప్రజల జీవనస్థితిగతులను అధ్యయనం చేయాలని వాలంటీరలను ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో ఆప్తమాలజిస్ట్ .హరిత, ఈసా లు దాదాపు 80 మందికి కంటి పరీక్షలు చేసి, ఉచిత మందులు అందజేసి, సలహాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం డిప్యూటీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. రాజగోపాల్ రెడ్డి, విజయలక్ష్మి, అంగన్వాడి ఆయా నాగలక్ష్మి, వాలంటీర్లు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర స్వామి ఆలయంలో పూజలు



పోరుమామిళ్ల రూరల్, నవంబర్ 2 ప్రభాతవార్త:
బ్రాహ్మణ వీధిలో వెలసిన శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం అండ్ ట్రస్ట్ కార్తీకమాసంను పురస్కరించుకుని ఆదివారం ఆకాశదీప ఉభయదారులు బొల్లు రామ్మోహన్ ధర్మపత్ని పార్వతి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఆలయ మర్యాదలతో వారికి విశేషమైన అర్చనాది కైంకర్యాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ ఆకాశ దీపం దర్శించడం వల్ల తల్లిదండ్రుల ఆశీస్సులు ఆ దేవదేవుని ఆశీస్సులు వంశవృక్షం వృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కత్తెర గండ్ల సత్యనారాయణ రెడ్డి, చిలె కాంపల్లి నాగేశ్వర్ రెడ్డి, ద్వారకచర్ల విజయభాస్కర్ రెడ్డి, గొంగల్ రెడ్డి రామిరెడ్డి, ఆలమూరి మురళి, తులసి సుబ్బయ్య, మద్దు శ్రీకాంత్, చిన్ని సునీల్ శ్రేష్టి, కత్తెర గండ్ల శ్రీనులు పాల్గొన్నారు.

## పేదలకు ఆపన్న హస్తం సీఎం సహాయ నిది



సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి

పులివెందుల, నవంబర్ 2,ప్రభాత వార్త :
పేదలకు ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయ నిధి అని శాసనమండలి సభ్యుడు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని తన నివాసంలో 40 మంది లబ్దిదారులకు రూ. 46 లక్షల సీఎం సహాయనిధి చెక్కుల ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కష్టాల్లో అండగా నిలుస్తూ, పేద, మధ్యతరగతి కుటుంబాలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ ప్రజలపై భారాన్ని తగ్గిస్తుంది అన్నారు. సంక్షేమ పథకాల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. సహాయ నిధి పొందిన లబ్దిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోపురి దేవస్థానం చైర్మన్ ఓబుల్ రెడ్డి రమణారెడ్డి, కడప పార్లమెంట్ కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి, తాళ్ళపల్లి వెంకటేశ్వర్లు, జ్ఞానేశ్వర్ నాయుడు, ఓబుల్ రెడ్డి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి

- రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ చేసిన జిల్లా పోలీసులు



కడప, నవంబరు 2, ప్రభాతవార్త:
జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు జిల్లాలో నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో రౌడీ షీటర్లకు, నేర చరిత్ర గలవారికి, చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

## కూటమి పాలనలో ప్రజలకే కాదు భక్తులకు భద్రత కరవు

మదనపల్లి నవంబర్ 2 ప్రభాతవార్త
కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలకే కాదు భక్తులకు కూడా రక్షణ కరువైందని వైకాపా నియోజకవర్గ ఇన్చార్జి నిషార్ అహ్మద్ తెలిపారు. ఆదివారం సాయంత్రం వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆధ్వర్యంలో శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం కాశీబుగ్గ నందు జరిగిన తొక్కిసలాట మృతులకు సంతాపం తెలియజేస్తూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మెంబర్ షమీమ్ అస్లాం, సీనియర్ నాయకులు లియాఖాత్ అలీ, శారద రెడ్డి, ఈశ్వర్ నాయక్, సదాశివరెడ్డి, మాధవ, సుగుణ ఆంజనేయులు, ఇర్ఫాన్, వినుత బాయ్, మల్లికార్జున్ రెడ్డి, కొత్తపల్లి మహేష్, నవాజ్ అలీ, చిప్పిలి జగన్నాథ్ రెడ్డి, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.




కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## ముగిసిన విజిలెన్స్ అవేర్నెస్ వీక్ క్యాంపెయిన్



ఉపన్యాసకలకు మెమెంటో అందిస్తున్న యూసీఐఎల్ అధికారులు



పాఠశాల విద్యార్థులతో యూసిఐఎల్ అధికారులు

పులివెందుల, నవంబర్ 2, ప్రభాతవార్త :
భారతదేశానికి చెందిన సివిసి (చీఫ్ విజిలెన్స్ కమిషన్) ఆదేశాల మేరకు వేముల మండలం యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, తుమ్మలపల్లె యూనిట్ నందు ఆగస్ట్ 18 వ తేదీ నుంచి నవంబర్ 17 వ తేదీ వరకు జరిగిన మూడు నెలల ప్రచార కాలంలో వివిధ విజిలెన్స్ అవేర్నెస్ కార్యక్రమాన్ని ఐటిఎస్,సివిఓ చీఫ్ విజిలెన్స్ అధికారి పి.కృష్ణ కుమార్,యుసిఐఎల్/ఇసిఐఎల్ డిజిఎం (జెజిఎం) / నోడల్‌విఓ అధికారి ఎం.మహాలి సహకారంతో తుమ్మల పల్లి విజిలెన్స్ అధికారులు చీఫ్ సూపరిండెంట్ ఎల్ కోటేశ్వర రావ్ , అడిషనల్ సూపరిండెంట్ ఎలక్ట్రికల్ మరియు విజిలెన్స్ అధికారి ఎస్ గణేశ్ శంకర్ ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అక్టోబర్ 27 నుంచి నవంబర్ 2 వ తేదీ వరకు విజిలెన్స్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఆగస్ట్ 18 వ తేదీన విజిలెన్స్ అవేర్నెస్ క్యాంపెయిన్ యొక్క బ్యానర్స్ ను ప్రదర్శించడం జరిగింది. అక్టోబర్14 న పూర్తి రోజు ఉపన్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఐటిఎస్ ముజిబ్ పాషా విలువలు మరియు మంచి పరిపాలన అనే అంశంపై , ఈఎస్ ఐసి మేనేజర్ ఎ ఉదయ భాస్కర్, ఉద్యోగ భీమా వలన ప్రయోజనాల గురించిమరియు ఇండియన్ పోస్టల్ అధికారి డా. ఉపేంద్ర వేన్నం నియామక విధానంలో ప్రాథమిక సూత్రాలు అనే అంశం పై ప్రసంగించారు. యుసిఐఎల్, ఐటీఎస్ సివీఓపి కృష్ణ కుమార్ ముఖ్య అతిధులుగా యూసీఐఎల్ తుమ్మలపల్లి యూనిట్ హెడ్ జనరల్ మేనేజర్ సుమన్ సర్కార్,మైన్స్ డిప్యూటీ జెనరల్ మేనేజర్ కిషోర్ భగత్, హెచ్ ఓడి ఇంజనీరింగ్ సర్వీసెస్ డిప్యూటీ జెనరల్ మేనేజర్, ప్రభాస్ రంజన్, హెడ్ ఆఫ్ ది డిపార్ట్ మెంట్ ఫర్ పర్చేజ్ ఎస్ కె. భర్మన్ తదితర అధికారుల ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి. అక్టోబర్ 27 వ తేదీన ప్లాంట్, మైన్స్‌కాలనీ, పాఠశాల నందు బ్యానర్స్ ప్రదర్శన, యూసీఐఎల్ ఉద్యోగులకు అక్టోబర్ 29 వ తేదిన స్లొగన్స్ మరియు పోస్టర్ తయారీ పోటీలను నిర్వహించగా ఎమ్ రాధిక, ఏం. అశోక రెడ్డి, కే.సి. నీలావతి, అతీయ, శ్రీ హరి కృష్ణ తదిర విజేతలకు బహుమతులు సాధించారు. అక్టోబర్ 30 వ తేదీన బేస్తవారిపల్లి యు సి ఐ ఎల్ కాలనీ వద్ద గల అంబేద్కర్ గురుకులం బాలుర పాఠశాలకు చెందిన 7,8 మరియు 9 10వ తరగతి విద్యార్థులకు మరియు ఇంటర్ విద్యార్థులకు స్లొగన్, వ్యాసరచన పోటీలు, పోస్టర్ తయారీ నిర్వహించడం జరిగింది. అక్టోబర్ 31 వ తేదీన సంస్థ వృద్ధి కోసం యూసీఐఎల్ ప్లాంట్‌కు చెందిన విక్రేతలను పిలిచి విక్రేతల సమావేశం నిర్వహించడం జరిగింది. నవంబర్ 1 వ తేదీన ముఖ్య అతిధుల చేతుల మీదుగా విజేతలకు బహుమతులు యూసీఐఎల్ ఆవరణంలో అందించడం జరిగింది. నవంబర్ 2 వ తేదీన వాక్ థాన్ 2025 యూసీఐఎల్ ఆవరణంలో 200 ల మంది పైగా సభ్యులుతో యూసీఐఎల్ మరియు ఏఎండి,బార్క్, స్థానిక పాఠశాలలు విద్యార్థులు, కాలనీ నివాసితులు, ఏపీ ఎస్పీ ఎఫ్ సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. పాల్గొన్న సభ్యుల అందరికి విజిలెన్స్ అవేర్నెస్ వీక్ థీమ్ టీషర్ట్ లను పంపిణీ చేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించా రు.ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు భాగస్వాములైన సభ్యులను అందరిని యూసిఐఎల్ యాజమాన్యం తరుపు సుమన్ సర్కార్ అభినందించారు.




వాక్‌థాన్‌లో పాల్గొన్న యూసిఐఎల్ అధికారులు, సిబ్బంది



వెండర్స్ సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

## గాజు వ్యర్థాలతో అందమైన కళారూపాలు

భూమిపై పెరిగిపోతోన్న వ్యర్థాల్లో.. ప్లాస్టిక్కే కాదు.. గాజు శాతమూ ఎక్కువే. పైగా ఇవి మట్టిలో కలవడానికీ వేల ఏళ్ల పడుతుందట. ఈ విషయమే నోయిడాకు చెందిన మాధురీ బాలోడీని ఆలోచించచేసింది. దీంతో పెద్దఎత్తున పోగవుతోన్న ఈ సీసాలను సేకరించి అప్‌సైక్లింగ్ ఆర్ట్ ప్రొడక్ట్స్ తయారు చేస్తున్నారు. వాటిని దేశవిదేశాలకు ఎగుమతి చేస్తూ ఆదాయం అందుకుంటున్నారు. మరెంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు.
మాధురి బాలోడీది నోయిడా. అక్కడే పుట్టిపెరిగా రామె. స్కూలు, కాలేజీ రోజుల్లో తను సాధారణ వద్యార్థే అయినా.. భవిష్యత్తుని వ్యాపార రంగంలో నిర్మించుకోవాలన్న తపనే తనని ఐఐఎమ్ బిజినెస్ స్కూల్లో పాఠాలు వినేలా చేశాయి అంటారామె. మనదేశంలోనే ఏటా మూడు విలియన్ టన్నుల గాజు వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయి. వాటిల్లో 40 శాతం మాత్రమే రీసైక్లింగ్ అవుతున్నాయి. మిలిగినవి వ్యర్థాలుగా మారిపోతున్నాయి. ఈ విషయం తెలిశాక.. గాజుని పునర్వినియోగించే మార్గాలను వెతికా. ఇందుకోసం అప్పటికే మీడియా రంగంలో పనిచేస్తున్న నేను ఉద్యోగాన్నీ వదిలేశా అని చెబుతారు మాధురి. స్నేహితుడు అమిత్ సింగ్‌తో కలిసి 2012లో ఆవిడ పొయెట్రీ ఆర్ట్ ప్రాజెక్ట్‌ని ఆరంభించారు. కాస్త సృజన, అభిరుచి ఉండాలే కానీ, ఏవస్తువునైనా అద్భుతమైన కళాఖండంగా మార్చేయొచ్చు.




ఇందుకోసం చెత్త సేకరించే వ్యక్తులూ, డీలర్లను సంప్రదించారు.
బెంగళూరు, హైదరాబాద్, ముంబయి, కేరళ వంటి అనేక రాష్ట్రాల నుంచి వీటిని సేకరిస్తున్నారు. ఆపై వాటిని శుభ్రం చేసి చూడముచ్చటైన ఆర్ట్‌పీస్‌లుగా, కిచెన్ ఐటెమ్స్‌గా తీర్చిదిద్దుతున్నారు. వాటిల్లో ల్యాంప్‌లు, క్రాఫ్ట్ క్లాక్‌లు, వాల్ ఆర్ట్ బ్యాగులు, ప్లాంటర్లు వంటివెన్నో ఉన్నాయి. అంతేనా, 140 టనునల వ్యర్థాలను వినియోగవస్తువులుగా మార్చినందుకు 'లిమ్కాబుక్ ఆఫ్ రికార్డ్స్'లోనూ స్థానం సంపాదించుకున్నారు. ఈ ప్రొడక్ట్స్‌ని కస్టమైజ్డ్ గిఫ్ట్‌లుగా, కార్పొరేట్ కానుకలుగానూ అందిస్తున్నారు. టాటా, బాంబే సాఫైర్, ఫెర్నార్డ్ రిచర్డ్, డిఎల్ఎఫ్, మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్, టాటా, అమెజాన్, గ్రాండ్ హయత్‌వంటి వెయ్యికిపైగా ప్రముఖ సంస్థలెన్నో కవి ప్రాజెక్టుకి క్లయింట్లుగా ఉన్నాయి. మార్పు కోసం ఆలోచిస్తే సరిపోదు. ముందు మనమే మారాలి అనే మాదిరి ప్రస్తుతం దేశంలోని యూఎన్‌డిపి సస్టైనబుల్ స్టార్టప్స్‌కి మెంటార్‌గానూ వ్యవహరిస్తున్నారు.





## మంచి ప్రభుత్వానికి దైవం మద్దతు

రాజంపేట, నవంబర్2 ప్రభాతవార్త
మంచి ప్రభుత్వానికి దైవం మద్దతు కూడా లభించిందని , అందుకే వర్షాలు పడి ప్రతి గ్రామానికి తాగు,సాగు నీరు పుష్కలంగా అందుబాటులోకి వచ్చిందని తెలుగుదేశం పార్టీ రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ జగన్మోహన్ రాజు అన్నారు. ఆదివారం నందలూరు మండలంలో కన్యకచెరువు వినడంతోజల హారతి తో గంగమ్మ తల్లికి పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఆర్టీసీ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు, రాష్ట్ర కార్యదర్శి ఈడిమడకల కుమార్, రాజంపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ గన్నే సుబ్బ నరసయ్య నాయుడు, నందలూరు మండలటిడిపి అధ్యక్షుడు జంగం శెట్టి సుబ్బయ్య, రాజంపేట టిడిపి అధ్యక్షుడు డిఆర్ఎల్ మనీ, రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరు వేణుగోపాల్, క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎద్దుల విజయసాగర్, నీటి సంఘం అధ్యక్షులు భూశెట్టి వెంకటసుబ్బయ్య, సర్పంచ్ రాము, పల్లె సుబ్రహ్మణ్యం, జ్యోతి శివ, గంధం గంగాధర్, నరిశెట్టి శివ, సుధీర్, ఆజం భాష, సుబ్బ నరసయ్య, రమేష్, ఎంపీ రావు, రాజా, శేఖర్, ఆనంద రాయల్, సుబ్బరాయుడు, వరదయ్య గారి పల్లి సర్పంచ్ హరి, పరశురామ నాయుడు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## హౌసింగ్ డైరెక్టర్‌కు ఘనంగా సత్కారం

వేంపల్లి :నవంబర్ 02:(ప్రభాత వార్త)
రాష్ట్ర హౌసింగ్ డైరెక్టర్ బోరెడ్డి జగన్నాథ్ రెడ్డి మరియు అన్నారెడ్డి.బాలసమి రెడ్డి నీ వేంపల్లి మండలం లోని రామిరెడ్డి పల్లి లో వారి స్వగృహం నందు ఘనంగా సత్కరించడం జరిగింది వేంపల్లి సెట్ అహ్మద్ అలీ మాట్లాడుతూ వేంపల్లి మండలం రాంరెడ్డిపల్లి కి సంబంధించి నా బోరెడి జగన్నాథరెడ్డి కి స్టేట్ హౌసింగ్ డైరెక్టర్ గా నియమించడం చాలా సంతోషకరమైన విషయమని మనం ప్రాంతాన్నివాసి జగన్నాథ రెడ్డికి పులివెందుల నియోజకవర్గం ఇంచార్జ్ మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అధిష్టానానికి తెలపడం చాలా సంతోషకరమని పార్టీని నమ్ముకుని పార్టీలో కష్టపడిన వారికి ఏదో ఒక రూపంలో లాభం చేకూరుస్తుందని భావించారు ఈ కార్యక్రమంలోషేక్.గౌస్, షేక్.మస్తాన్ వల్లి,షేక్.షబ్బీర్ బాషా,పి.రెడ్డి బాషా,షేక్.గౌస్ పీర్,షేవేంపల్లి సెట్ ఆధ్వర్యంలో కలవ్వడ జరిగింది.

పాస్‌పోర్ట్ పోయినది
మాలేపాటి రామలక్ష్మమ్మ,భర్త బ్రహ్మయ్య (లేట్),5/37 జెట్టి వారి పల్లి (గ్రామం), నగిరిపాడు (పోస్ట్) చిట్వేలి (మం), అన్నమయ్య (జిల్లా), 516104 ఏ.పి. మా గ్రామం నుండి జిరాక్స్ కొరకు చిట్వేలికి ప్రయాణిస్తుండగా నా కవరు అందులోని పాస్‌పోర్టు పోయినది. నెంబరు: H2698574. దొరికిన వారు 9701590059 ఈ నెంబరుకి తెలుపగలరు.

# శరవేగంగా కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమం

రామసముద్రం నవంబర్2 ప్రభాతవార్త

ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా వైసీపీ చేపట్టిన ప్రజా ఉద్యమం ఉపందుకుంది. వైసీపీ మండల అధ్యక్షులు కేశవరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని కురిజల గ్రామపంచాయతీ దొడ్డిపల్లె గ్రామంలో వైసీపీ నియోజకవర్గం బిసి నాయకులు దొడ్డిపల్లె ఆనంద ఆధ్వర్యంలో ఎలవానెల్లూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ ఉదయ్‌శంకర్‌రెడ్డి, పెద్దకురప్పల్లె గ్రామపంచాయతీలో సర్పంచ్ రెడ్డెప్ప నాయుడు, మండల మైనారిటీ నాయకులు సర్దార్ బాషా ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ సమన్వయకర్త నిషార్ అహ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గం ఇంచార్జ్ నిసార్ అహ్మద్ మండల నాయకులు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ప్రజలకు మెరుగైన వైద్యం, పిల్లలకు వైద్య విద్య అందించేందుకు అనుగుణంగా రాష్ట్రంలో వైయస్ఆర్సిపి అధినేత వై యస్ జగన్ మోహన్‌రెడ్డి 17 మెడికల్ కాలేజ్‌లను తీసుకొనిరావడం, వాటిలో 5కాలేజీలను పూర్తిగా నిర్మించడం,మిగిలిన కాలేజీలు నిర్మాణదశలో ఉండగా వాటిని ప్రభుత్వమే నిర్మించకుండా ఈరోజుమెడికల్ కాలేజీలను పిపిపి విధానంలో నిర్మాణం చేపట్టాలని కూటమి ప్రభుత్వం నిర్ణయానికి వ్యతిరేకంగా రచ్చబండ కార్యక్రమం, కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని పిపిపి విధానానికి స్వస్తి పలకాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కేశవరెడ్డి, స్టేట్ బీసి జనరల్ సెక్రటరీ గెవన్న, జడ్పీటీసీ రామచంద్రారెడ్డి జిల్లా




వైఎస్సార్సీపీ రైతు విభాగం ప్రధాన కార్యదర్శి జయరామి రెడ్డి, వైసీపీ మండల జనరల్ సెక్రటరీ జిల్లా బీసీ జనరల్ సెక్రెటరీ తిమ్మయ్య, జిల్లా వైసీపీ నాయకులు సి హెచ్ ప్రకాష్,జిల్లా పంచాయతీ రాజ్ వింగ్ అధ్యక్షులు మస్తాన్, జిల్లా స్టూడెంట్ వింగ్ కమిటీ జనరల్ సెక్రెటరీ దర్శన్ గౌడ్,వైసీపీ యువ నాయకుడు తిమ్మారెడ్డి,సర్పంచ్ రెడ్డెప్ప నాయుడు,వైసీపీ మండల బిసి పార్టీ అధ్యక్షులు రెడ్డివీరే గౌడ్, మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు సర్దార్ బాషా రాధారెడ్డి,వైసీపీ ఎస్సి నాయకులు కృష్ణప్ప, నియోజకవర్గం మాలమహానాడు నియోజకవర్గం ఇంచార్జి అంబరీష్,రఘునాథ్ రెడ్డి,బుడ్డారెడ్డి,సిపిఐ నాగప్ప, ఉపసర్పంచ్ దొర బాబు,హరిప్రసాద్ నాయుడు,మాజీ సింగల్ విండో మెంబెర్ రెడ్డెప్ప వాలేప్ప,కొమ్ము నారాయణ స్వామి, కేశవ, జబీ ఈశ్వర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## 9 మంది జూదరుల అరెస్టు

చిన్నమండెం నవంబర్ 2 ప్రభాతవార్త:

మండలంలోని పడమటికోన గ్రామంలో నడిగడ్డపల్లి సమీపంలోని ముండ్ల పొదల్లో జూదం ఆడుతున్న 9 మందిని పక్కసమాచారం మేడకు ఆదివారం యస్ ఐ సుధాకర్,సిబ్బందితో పాటు దాడి చేసి అరెస్టు చేశారు.వారి వద్ద నుండి రూ 26890 స్వాదీనం చేసుకున్నారు.వారిని కోర్టుకు హాజరు పరచనున్నట్లు తెలిపారు. అసాంగిక కార్యక్రమాలు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## ప్రభుత్వ వైఫల్యం కారణంగానే తొక్కిసలాట

కడప, కార్పొరేషన్, నవంబర్ 2, ప్రభాతవార్త



కార్తిక ఏకాదశి సందర్భంగా కాశీబుగ్గ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట సంఘటన పట్ల ఏపీ టూరిజం మాజీ డైరెక్టర్ లోగిడి జయన్న తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆదివారం కడపలో లోగిడి జయన్న మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా కాశీ బుగ్గ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన 9 మంది ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని వేడుకున్నారు. గాయపడిన వారికీ మెరుగైన వైద్య చికిత్స అందించాలని, వారు త్వరగా కోలుకోవాలని, వారి కుటుంబాలకు ఆ భగవంతుడు మనో ధైర్యాన్ని చేకూర్చాలన్నారు. గతంలో తిరుపతిలో తొక్కిసలాట జరిగి 6 మంది, అంతకుముందు సింహాచలంలో గోడ కూలీ 7 మంది ప్రాణాలు కోల్పోవడం కూటమి ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనన్నారు. సనాతన ధర్మమని ప్రగల్భాలు పలికిన వ్యక్తి సమాధానం చెప్పాలన్నారు. ఈ లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందని తెలిపారు. దీనిపైన జవాబుదారీగా కూటమి ప్రభుత్వం ఉండకుండా వైయస్సార్ సిపి కార్యకర్తలపైన అక్రమ అరెస్టులు చేస్తున్నారు. డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగానే బీసీ నాయకులు, మాజీ మంత్రి జోగి రమేష్ ని అరెస్ట్ సీఎం చంద్రబాబు నాయుడుకు అలవాటే అని అన్నారు. ఈ లాంటి తాటి ఆకు చప్పుళ్లకు వైయస్సార్ సిపి కార్యకర్తలు భయపడరనీ చెప్పారు. సంక్షేమము, అభివృద్ధి, ప్రజా భద్రత, ఆరోగ్యాన్ని సంరక్షించే జగన్ పాలనను తిరిగి మళ్లీ రావాలని ఏపీ ప్రజలు కోరుకుంటున్నారన్నారు.

## డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలి

పెనగలూరు నవంబరు 2 ప్రభాతవార్త



రోడ్డుపై పారుతున్న ఉటనీరు

మండల కేంద్రంలోని పెనగలూరు ఎగువ హరిజనవాడ, ముస్లిం కాలనీలలో నిల్వ ఉన్న వాన నీటి వల్ల ఎగువ కొత్తపల్లిలోని ముస్లిం వీధి బస్టాండ్ ప్రాంతాల్లో వారం రోజుల నుంచి ఊటనీరు సిమెంట్ రోడ్లపై పంట కాలువ తరహాలో నీరు ప్రవహిస్తోంది. దీనివల్ల సిమెంట్ రోడ్లు పైపాచిపట్టడంతో ఆ వీధులలో నిత్యం సంచరిం చేప్రజానీకం జారీ పడిపోతున్నారు. దీనివల్ల కొందరికి స్వల్ప గాయాలతో బయటపడుతుండగా మరికొందరు తీవ్ర గాయాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ వీధులలో సిమెంట్ రోడ్లకు ఇరువైపులా డ్రైనేజీ కాలువల నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా వర్షపు నీరు రెండు కాలనీలలో ఇంకో నెల రోజులపాటు అలాగే వాన నీరునిల్వ ఉంటుంది అందువల్ల ఈ రోడ్లపై ఇప్పుడల్లా ఊట నీరు ప్రవాహం ఆగిపోదు. మరో నెల రోజులు పరిస్థితి ఇలాగే కొనసాగితే రోడ్డుపై పూర్తిగా పాచిపెట్టి పాదచారులు నడవలేనంతగా తయారవుతాయని స్థానికులు అంటున్నారు. ఈ వీధిలో నీదు స్థితిపై అధికారులు దృష్టి సారించి వెంటనే డ్రైనేజీ కాలువల నిర్మాణానికి సన్నాహాలు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

రాయచోటి, నవంబర్ 02, ప్రభాతవార్త

అన్నమయ్యా జిల్లా రాయచోటి ఆర్టీసీ బస్టాండ్‌లో ఆదివారం ఉదయం ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందారు. మృతుడి వయస్సు సుమారు 45 నుండి 50 సంవత్సరాల మధ్యగా ఉంటుందని పోలీసులు తెలిపారు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న రాయచోటి పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. మృతుడి వివరాలు తెలిసిన వారు రాయచోటి పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## బోనంశెట్టి తిమ్మయ్య భౌతికాయానికి నివాళులు

రాయచోటి, నవంబర్ 02, ప్రభాతవార్త



ఆదివారం రాయచోటి పట్టణం మాసాపేట వీరబల్లి రోడ్డులో సీనియర్ తెలుగుదేశం నాయకుడు రియల్ ఎస్టేట్ వ్యాపారి బోనంశెట్టి తిమ్మయ్య మరణించిన విషయం తెలిసి రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు భౌతికాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## జగన్ హయాంలోనే ఆలయాలకు మహర్దశ

రాయచోటి, నవంబర్ 02, ప్రభాతవార్త



జగన్ హయాంలోనే ఆలయాలకు మహర్దశ కల్గిందని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాయచోటి రూరల్ మండలం పెమ్మాడపల్లె గ్రామం గరుగుపల్లె మొరవవడ్డెపల్లె లో నూతనంగా నిర్మించిన గంగమ్మ తల్లి ఆలయ ప్రారంభపు పూజలలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గత జగన్ ప్రభుత్వంలో రాయచోటి నియోజక వర్గ వ్యాప్తంగా తిరుమల శ్రీవాణి ట్రస్ట్ ద్వారా 76 ఆలయాలు మంజూరు చేయించడం జరిగిందని, త్వరలోనే ఆ నిర్మాణ పనులన్నీ పూర్తవుతాయన్నారు. దేవుడి దయతో వర్షాలు సంవృద్ధిగా కురిసి ప్రజలు, రైతులు సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లపు రమేష్, రామాంజనేయులు, ఉపేంద్ర, రమణ,దేవేంద్ర, ప్రసాద్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## స్టాప్ రైటర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా జమాలుద్దీన్

ప్రొద్దుటూరు నవంబర్ 2 ప్రభాతవార్త

ప్రొద్దుటూరు స్టాంప్ రైటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా జమాలుద్దీన్ ఉపాధ్యక్షులుగా మునిశేఖర్ లు ఎన్నికయ్యారు. ఆదివారం స్థానిక రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో 76 మంది సభ్యులు ఉన్న స్టాంప్ రైటర్స్ అసోసియేషన్‌కు ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో అధ్యక్ష స్థానానికి ముగ్గురు పోటీ పడగా ఉపాధ్యక్ష స్థానానికి ముగ్గురు పోటీపడ్డారు. అధ్యక్ష స్థానానికి పోటీపడిన వారిలో జనాలుద్దీన్ 11 ఓట్ల తేడాతో గెలుపొందగా ఉపాధ్యక్షులుగా మునిశేఖర్ విజయం సాధించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు అధ్యక్షులుగా జమాలుద్దీన్ ఉపాధ్యక్షులుగా మునిశేఖర్ ఎన్నికైనట్లు ప్రకటించారు. అనంతరం అధ్యక్షులుగా ఎన్నికైన జమాలుద్దీన్ ను ఉపాధ్యక్షులుగా ఎన్నికైన ముడి శేఖర్ లను పూలమాలలతో సభ్యులంతా ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.



## నేడు కోటి సంతకాల సేకరణ రచ్చబండ

పీలేరు, నవంబర్ 2 ప్రభాతవార్త:

మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ మండలంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సోమవారం ఉదయం 9.30 గంటలకు బోడుమల వారి పల్లి పంచాయతీ, 10.45కు ముదుపుల వేముల గ్రామం, మధ్యాహ్నం 12 గంటలకు కావలి పల్లి పంచాయతీ ఆవు వారి పల్లెలో కోటి సంతకాల సేకరణ రచ్చబండ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## పీలేరు పట్టణానికి రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి

### మదనపల్లి జిల్లా సాధన కమిటీ కన్వీనర్ శివ ప్రసాద్

పీలేరు నవంబర్ 2 ప్రభాతవార్త:




మాట్లాడుతున్న పీటీఎం శివ ప్రసాద్

పీలేరు పట్టణంలో గత నాలుగు రోజులుగా పీలేరుకు రెవెన్యూ డివిజన్ సాధన సమితి కన్వీనర్ సుధాకర్ బాబు ఆధ్వర్యంలో ప్రజా సంఘాలతో కలిసి కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షకు తన సంపూర్ణ మద్దతుని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదనపల్లి జిల్లా కల సాకారం కాబోతున్నటువంటి తరుణంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలోనే కేంద్ర బిందువుగా ఉన్న పీలేరును ప్రజా అవసరాల కోసం రెవిన్యూ డివిజన్‌గా ప్రకటించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా యర్రావారిపాలెం, చిన్నగొట్టిగల్లు మండలాలు గతంలో పీలేరు నియోజకవర్గంలో కలిసి ఉన్నాయని వాటిని కలపడం వలన భౌగోళికంగా అనుసంధానం ఏర్పడతాయన్నారు. మదనపల్లి జిల్లాగా కూటమి ప్రభుత్వం ప్రకటిస్తూ పీలేరు రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయడానికి చొరవ చూపి ప్రజా సంఘాలు చేస్తున్న పోరాటాలకు ఎమ్మెల్యే తన మద్దతు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నడిమి కండ్రిక సుధాకర్ బాబు, పాలకుంట శ్రీనివాసులు ముల్లంగి చంద్రయ్య, తుమ్మల ధరణి కుమార్, గుర్రం నారాయణ, రామాంజులు అమృత తేజ, బాను ప్రకాష్, టిఎల్ వెంకటేష్, బోదేషా వలి బార్ అసోసియేషన్ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, నరేష్, ప్రజా సంఘాలు విద్యార్థి సంఘాలు బిస్మిల్లా ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డిదేవర జాతరలో పాల్గొన్న భూపేష్ రెడ్డి

ముద్దనూరు,నవంబర్ 02, ప్రభాతవార్త:

మండలంలోని చిన్న కత్తెర పల్లె గ్రామంలో గొర్రెల కాపరులు నిర్వహిస్తున్న దొడ్డిదేవర జాతరలో ఆదివారం నాడు జమ్మలమడుగు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ టిడిపి ఇన్చార్జ్ భూపేష్ సుబ్బిరామిరెడ్డి నాయకుల అభ్యర్థుల మేరకు దొడ్డిదేవర పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలి

పీలేరు నవంబర్ 2 ప్రభాతవార్త:



కాశీబుగ్గలో శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో జరిగిన భక్తుల తొక్కిసలాట ఘటనలో మృతి చెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.25 లక్షలు చొప్పున ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి భారత కమ్యూనిస్టు పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నట్లు సిపిఐ పీలేరు నియోజవర్గ కార్యదర్శి టి ఎల్ వెంకటేష్ తెలిపారు. హమాలి వర్కర్స్‌తో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేవాలయంలో 9 మంది ప్రాణాలు విడిచిన సంఘటన దేశ ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ఈ ఘటనపై మంత్రి ఆనం మాట్లాడిన మాటలు తీవ్ర ఆక్షేపినీయమైనవన్నారు. ఇటువంటి ఘటనలు భవిష్యత్తులో జరగకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ ఘటనలో గాయపడిన క్షర్థయాత్రలకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు తక్షణమే అందించాలని, వారి వైద్యానికి అయ్యే ఖర్చు ప్రభుత్వమే భరించాలని ఆ కుటుంబాలను కూడా ఆదుకోవాలని వారు కోరారు.

## ప్రభుత్వ నిరక్ష్యం వల్లే ప్రాణాలు పోయాయి

ప్రొద్దుటూరు నవంబర్ 2 ప్రభాతవార్త



శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ దేవాలయంలో జరిగిన తొక్కిసలాటలో 9మంది మహిళలు మరణించడం ప్రభుత్వ నిరక్ష్యం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విమర్శించారు. ఆదివారం తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ నిరక్ష్యం వల్ల బందోబస్తు కల్పించడంలో పోలీసు శాఖ ముందస్తు చర్యలు తీసుకోకపోవడంతో ఒక్కసారిగా దేవాలయంలో తొక్కిసలాట జరిగి మహిళల మరణానికి కారణమైందన్నారు. దుర్ఘటన జరిగిన వెంటనే ప్రభుత్వ పెద్దలు అది ప్రైవేటు దేవాలయం అని ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని ప్రచారం చేయడంపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ఇటీవల జరిగిన ప్రొద్దుటూరు దసరా ఉత్సవాలలో అన్ని ఆలయ కమిటీలు ప్రైవేటుకు చెందినవేనని అయినా పోలీసు శాఖ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసిందని తెలిపారు. ప్రభుత్వం తన నిర్లక్ష్యాన్ని దాటవేయడం సరికాదన్నారు. కాశిబుగ్గ దేవాలయంలో జరిగిన తొక్కిసలాటలో మరణించిన తొమ్మిది మంది మహిళలకు 15 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం సరికాదన్నారు. మరణించిన వారి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## టైలర్ ఆత్మహత్య

మదనపల్లె క్రైమ్ నవంబర్ 2 ప్రభాతవార్త.

మదనపల్లెలో టైలర్ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషాదకర సంఘటన శనివారం రాత్రి కలకలం రేపింది. రెండవ పట్టణ పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక ప్రశాంత్ నగర్ రెండవ క్రాస్ లో నివాసమున్న టైలర్ వెంకటరమణ (58) తను వుంటున్న ఇంటిలోనే ఫ్యానుకు ఉరి వేసుకుని బలవన్మరణం చెందాడు. కుటుంబీకులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహానికి పోస్టుమార్టం కోసం జిల్లా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. వెంకటరమణ మృతికి తీవ్రవులే కారణమని కుటుంబ సభ్యులు, స్థానికులు చర్చించుకుంటున్నారు.

## యువతి మిస్సింగ్‌పై కేసు నమోదు...

ముద్దనూరు, నవంబర్ 02, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కే కొత్తపల్లి గ్రామానికి చెందిన ఓ బాలిక శనివారం నాడు పులివెందుల పట్టణంలోని ఆదిత్య బిర్లా సంస్థలో విధులకు వెళుతున్నానని ఇంటి నుండి బయలుదేరి సాయంత్రం ఇంటికి తిరిగి రాకపోవసరికి చుట్టుపక్కల బంధుమిత్రులను విచారించగా ఎటువంటి సమాచారం లభించకపోవడంతో ఆదివారం నాడు స్థానిక పోలీస్ స్టేషన్లో తల్లి ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## మద్యంకు బానిసైన వ్యక్తి ఆత్మహత్య

మదనపల్లె క్రైమ్ నవంబర్ 2 ప్రభాతవార్త.



మద్యంకు బానిసైన ఓ వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఆదివారం మదనపల్లిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మదనపల్లి రూరల్ మండలం పోతబోలు పంచాయతీ సిద్ధంగారి పల్లెకు చెందిన వెంకటరమణ కుమారుడు ఉపేంద్ర (35) ల్యాబ్ టెక్నీషియన్ గా పని చేస్తూ ఉండేవాడు. ఇతనికి భార్య, 10 నెల కుమారుడు ఉన్నారు. మద్యముకు బానిసైన ఉపేంద్ర కొంతకాలంగా ల్యాబ్ పోకుండా ఇంట్లోనే ఉండేవాడు. శనివారం భార్యను పుట్టింటికి పంపిన ఉపేంద్ర రాత్రి మద్యం సేవించడానికి డబ్బులు లేకపోవడంతో చీరతో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆదివారం ఉదయం గమనించిన తాలూకా పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో తాలూకా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రి మార్చురీ కి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ కళా వెంకటరమణ తెలిపారు.

## రక్త దానం చేయండి ఆరోగ్యంగా ఉండండి

సుండుపల్లి, నవంబర్ 02, ప్రభాతవార్త :



సంఘ సేవకుడు సయ్యద్ అహ్మద్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల నందు మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఇందులో 30 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కొరియోగ్రాఫర్ షేక్ రేష్మ మాట్లాడుతూ రక్తదానం చేయడం అంటే ప్రాణదానం చేసినట్టు అని మరియు ఆరోగ్యం కూడా మెరుగ్గా ఉంటుందని అలాగే రక్త కొరత లేని సమాజ నిర్మాణంలో ప్రతిఒక్కరు భాగస్వామ్యం అవ్వాలని యువకులు అపోహలు వీడి రక్తదానం చేయాలని ఆమె తెలిపారు, మరియు ఈ కార్యక్రమంలో రక్తదానం చేసిన ప్రతి ఒక్క రక్తదాతకి ఆయన అభినందించడం జరిగింది. సుండుపల్లి మండలంలో అత్యధిక సార్లు రక్తదానం చేసినటువంటి రక్తదాతలకు హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ ఐపి స్ ఫోటోతో ఉన్న అభినందన పత్రాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రవీంద్రనాథ్ రెడ్డి, జనసేన నాయకురాలు రెడ్డిరాణి, ఫిజికల్ డైరెక్టర్ నాగార్జున, అభిషేక్, మజహర్, నదీమ్, నవీన్, షోయబ్, అశోక్, జగదీష్, చరణ్, గణేష్, దినకర్, రాజశేఖర్, జలీల్, నరసింహ, యూసఫ్, సంతోష్, దీప బ్లడ్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సంక్షేమ బోర్డు కోసం ఉద్యమిద్దాం

మదనపల్లి నవంబర్ 2 ప్రభాత వార్త




సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

ఎన్నికల హామీల్లో భాగంగా భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని అందుకు నిర్మాణ కార్మికులంతా ఉద్యమిద్దామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సలీం భాషాలు తెలిపారు. ఆదివారం బి కొత్తకోట లో తాపీ మేస్త్రీ, వర్కర్స్ యూనియన్ సమావేశం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కావస్తున్నా నేటికీ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తామని హామీ అమలు కాలేదని కారణంగా నిర్మాణ రంగం కార్మికులు నష్టపోతున్నారని తెలిపారు. సంక్షేమ బోర్డు సాధనకోసం కార్మికులు అనేక ఉద్యమ పోరాటాలు ఫలితంగా 2006 లో ఉమ్మడి రాష్ట్రంలో సాధించుకున్నారని ,గత వైసీపీ ప్రభుత్వం సంక్షేమ బోర్డును రద్దు చేసి నిర్మాణ కార్మికులను సంక్షేమ పథకాలకు దూరం చేసిందని ఆరోపించారు. తక్షణమే కూటమి ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి నిర్మాణ రంగ కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.పెండింగ్లో క్లైములకు నిధులు కేటాయించాలని కోరారు.55 సంవత్సరాలు నిండిన నిర్మాణ కార్మికులకు నెలకు 5000/ పెన్షన్ ఇవ్వాలని కోరారు.కార్మికుల పిల్లలకు విద్య, వైద్య సదుపాయం, స్కాలర్షిప్ అందించాలని కోరారు ఈమావేశం అనంతరం తాపీ మేస్త్రీ,వర్కర్స్ యూనియన్ బి కొత్తకోట మండల కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షుడు ఆకుల కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు తంబసెట్టి, నందిని బి.శ్రీనివాసులు ప్రధాన కార్యదర్శి రామాంజులు సహాయ కార్యదర్శిలు శివశంకర్, వెంకటయ్య కోశాధికారి వెంకటరమణ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ తంబళ్లపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు వేణు గోపాల్ రెడ్డి, బాలకృష్ణ, ఖాదర్ భాషా, నాగమ్మ,రెడ్డప్ప, రాము తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ భాదితుల పట్ల దాతృత్వం చాటుకున్న అర్షియా

మదనపల్లి నవంబర్ 2 ప్రభాత వార్త



క్యాన్సర్ భాదితులకు మానసికంగా తోడుగా నిలవాలని హెల్పింగ్ మైండ్స్ తలపెట్టిన హెయిర్ డొనేషన్ కార్యక్రమంలో భాగంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ సతీమణి అర్షియా తన కేశాలను దానం చేశారు. హెల్పింగ్ మైండ్స్ నిర్వాహకులు అబూబక్కర్ సిద్దిక్ కేశాలు దానం చేసిన అర్షియా కు పూల మొక్క,ప్రశంస పత్రం అందించి అభినందించారు. తన సేవా కార్యక్రమాలకు ప్రోత్సహం అందిస్తూనే తన భార్య కేశాలు దానం చేయడం ఆనందంగా ఉందని అబూబక్కర్ సిద్దిక్ పేర్కొన్నారు .క్యాన్సర్ భాదితులకు ఇప్పటికే 5 మందికి ఉచితంగా విగ్గులు అందించి వారి వివరాలు గోప్యంగా ఉంచినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ సభ్యులు సునీల్,నవీన్,చిన్నారి రాబియా అంజూమ్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి జిల్లాల జంగంల ఆతిద్యం అద్వితీయం

కలికిరి, నవంబరు 2, ప్రభాతవార్త:



గోదావరి జిల్లాల జంగంల ఆతిద్యం అద్వితీయమని రాష్ట్ర జంగం సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ వాసనూరి చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం రాజమండ్రి జంగం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్తీక వన సమారాదన కార్యక్రమంలో ఛైర్మన్ చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన ఛైర్మన్ చంద్రశేఖర్‌కు గోదావరి జిల్లాల జంగంలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఛైర్మన్ జంగంల స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో జంగంల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

## అక్కడ ఆదమరిస్తే ఇక అంతే..!

కలికిరి, నవంబరు 2, ప్రభాతవార్త :

మర్రికుంటపల్లె-మల్‌రెడ్డిగారిపల్లె మార్గంలో మధ్యలో ఉన్న చెక్‌డ్యాం వద్ద ఏమాత్రం ఆదమరిచినా ఇక అంతే అని పలువురు ఆందోళనకు గురవుతున్నారు. చెక్‌డ్యాం మరమ్మతులకు గురై ఇటీవల కురిసిన వర్షపు నీరు నిలిచిపోవడంతో రోడ్డులో పాచి కట్టడంతో ద్విచక్ర వాహనదారులు ఆ రోడ్డు గుండా ప్రయాణిస్తూ వాహనాలు అదుపు తప్పి ప్రమాదానికి గురవుతున్నారు. ఇప్పటికే ఒక యువకుడు మృతి చెందగా పలువురు క్షతగాత్రులై అవిటివారయ్యారు. ఈ చెక్‌డ్యాంకు మరమ్మతులు చేయించాలని గత 5 సంవత్సరాలుగా అధికారులకు మొరపెట్టుకుంటున్నా పట్టించుకునే నాథుడే కరవయ్యారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెక్‌డ్యాం ఉన్న రహదారి 5 గ్రామాలకు ప్రధాన రహదారిగా ఉంది. ప్రతి నిత్యం అధిక సంఖ్యలో ప్రజలు తమ వాహనాలతో మండల కేంద్రానికి వస్తుంటారు. ఈ సమస్యను ఇప్పటికే స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్ ఇరిగేషన్ అధికారుల దృష్టికి తెచ్చారు. ఇరిగేషన్ ఏఈ శ్రీనివాసులురెడ్డి ఇటీవల చెక్‌డ్యాంను సందర్శించారు. ఈ సమస్యను ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి చెక్‌డ్యాంకు మరమ్మతులు చేయించి నీరు పోయేందుకు ఒక బ్రిడ్జి ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని స్థానిక సర్పంచ్, గ్రామస్థులు అధికారులను కోరుతున్నారు.

## జనసేన పార్టీలో యువత చేరిక



జనసేన పార్టీలో చేరిన యువత

మదనపల్లి నవంబర్ 2 ప్రభాతవార్త

జనసేన పార్టీలో ఆదివారం ఆ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఏపీఐఐసి డైరెక్టర్ మై ఫోర్స్ మహేష్ ఆధ్వర్యంలో వందమంది యువత చేరారు. మదనపల్లి నియోజకవర్గంలోని వివిధ కళాశాలలో చదువుతున్న యువకులు విద్యార్థులు జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ డైరెక్టర్ మైఫోర్స్ మహేష్ సమక్షంలో జనసేన పార్టీ విద్యార్థి విభాగం నాయకులు నిఖిల్ బెన్నీ, హేమంత్, లీలేష్, ప్రవీణ్ నాయుడు, శివ, నోయల్, సమీర్ తదితరుల ఆధ్వర్యంలో జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీలోకి చేరారు ఈ సందర్భంగా మైఫోర్స్ మహేష్ వారికి జనసేన కండువా వేసి సాధారంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా మైఫోర్స్ మహేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి తో పాటు సమాజంలో మంచి విలువలు తో కూడిన రాజకీయం కేవలం జనసేన పార్టీతో పవన్ కళ్యాణ్ నాయకత్వంలోనే సాధ్యం అని నమ్మి వందల సంఖ్యలో జనసేన పార్టీలో చేరుతున్న యువతకి కృతజ్ఞతలు తెలియజేయడంతో పాటు రాబోవు రోజుల్లో జనసేన పార్టీ బూత్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు బలోపేతం లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని వచ్చే తరం సారతులుగా యువత జనసేన పార్టీ వైపు పవన్ కళ్యాణ్ నాయకత్వం వైపు ముగ్గు చూపడం పవన్ కళ్యాణ్ పైన ప్రజల్లో ఉన్న అభిమానానికి నమ్మకానికి నిలువెత్తు నిదర్శనమని మనమందరం కలిసి జనసేన పార్టీని భారత దేశంలోనే అత్యంత ప్రజాదరణ కలిగిన పార్టీగా చేసుకోవడంలో నిరంతరం కృషి చేయాలని తెలియజేశారు, ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు మైఫోర్స్ మహేష్ ను దుశాలవతో పుష్పగుచ్ఛమిచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు విద్యాసాగర్, రమణ, నిఖిల్, జనసేన పార్టీ విద్యార్థి విభాగం నాయకులు నిఖిల్ బెన్నీ, హేమంత్, లీలేష్, ప్రవీణ్ నాయుడు, శివ, నోయల్ సమీర్ పాల్గొన్నారు.

## నేడు మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం

మదనపల్లి నవంబర్ 2 ప్రభాతవార్త

మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం సోమవారం సాయంత్రం మూడు గంటలకు జరగనున్నట్లు చైర్ పర్సన్ మనూజ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో ప్రజా సమస్యలపై చర్చించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా అజెండాలో పేర్కొన్న అంశాలపై కూడా చర్చించి ఆమోదించనన్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి కౌన్సిలర్లు అన్నిశాఖల అధికారులు హాజరుకావాలని తెలిపారు

## 4న జిల్లా అండర్ 14, 17 అథ్లెటిక్స్ పోటీల ఎంపిక

మదనపల్లి నవంబర్ 2 ప్రభాతవార్త

ఉమ్మడి చిత్తూరు జిల్లా అండర్ 14 , 17 అథ్లెటిక్స్ పోటీలు నవంబర్ 4 వ తేదీ మంగళవారం మదనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉదయం 9 గంటలకు ప్రారంభం అవుతాయని ఎస్ జి ఎఫ్ యు 19 సెక్రటరీ డాక్టర్ బాబు తెలిపారు. ఎంపికకు వచ్చే క్రీడాకారులు తమ వెంట స్కూల్ గేమ్స్ ఎలిజిబుల్ ఫారం తప్పక తీసుకురావాలని, అండర్ 14,17 బాల బాలికలు డివిజన్ స్థాయి లో మొదటి స్థానంలో వచ్చిన వారు అర్హులు అని తెలిపారు. అదే విధంగా చెస్ మదనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఈనెల 4 న అండర్ 14, 17, 19 బాల బాలికలు ఎంపిక జరుగునని తెలిపారు. ఇందులో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఉన్న అన్నీ డివిజన్ లలో మొదటి స్థానంలో వచ్చిన వారు అర్హులు అని ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శిలు శారద, నాగరాజ, రాన్సీ రాణి కిషోర్ భార్గవిలు తెలిపారు.

## పంట కాలువల శుభ్రం

బద్వేలు ,నవంబర్ 2, ప్రభాతవార్త



బద్వేల్ నియోజకవర్గం లో గత కొద్ది రోజులుగా కురిసిన భారీ వర్షాలకు అన్ని చెరువుల లో నీటిమట్టం పెరగడం జరిగింది. పెరిగిన నీటిమట్టం పంట పొలాలకు వెళ్లాలి కాబట్టి చిన్న చిన్న కాలువలు పూడికతో ఉండడంతో బద్వేల్ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి ఆదేశాల మేరకు నీటి సంఘం చైర్మన్ కొర్రపాటి సురేంద్ర అధికారులతో మాట్లాడి కాలువల పూడిక తీపించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు సింగసాని విజయ్ కుమార్( బుజ్జి) బద్వేల్ బలిజ సంఘం అధ్యక్షులు సింగంశెట్టి వెంకటసుబ్బయ్య, చెన్నయ్య, సుబ్బయ్య పాల్గొన్నారు.

## నాగార్పమ్మా తల్లికి పూజలు..

సుండుపల్లె, నవంబర్ 02, ప్రభాతవార్త :



మహిమగల తల్లి అడిగిన వెంటనే భక్తుల కోర్కెలు తీర్చే కొంగు బంగారం శ్రీ నాగారపమ్మ తల్లి పిల్లలు లేని ఆడవాళ్లకు బిడ్డలను ప్రసాదించే శక్తిగల మహిమగల అమ్మగా పేరుంది.దశాబ్దాల కాలంనాటి చరిత్ర కలిగిన నాగారపమ్మ తల్లి చరిత్ర చూస్తే మండల పరిధిలోని పెదినేని కాలువ పంచాయతీ బండకాడ ఈడిగ పల్లె గ్రామంలో బాహుదా నదీ పరీవాహక ప్రాంత సమీపంలో వెలసిన నాగారపమ్మ తల్లి మహిమలకు చుట్టుపక్కల జిల్లాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వస్తూ ఉంటారు. ఈ మహిమగల తల్లి భక్తుల పాలిట కొంగు బంగారమై పూజలందుకుంటుంది . ఆదివారం అమ్మవారిని ప్రత్యేక పూలు, పట్టు వస్త్రాలు మరియు బంగారు ఆభరణాలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు.ఆలయానికి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులలో భాగంగా బోనాలతో ప్రదక్షిణలు చేసి అమ్మవారికి తలనీలాలు సమర్పించుకున్నారు.

# మాతృభాష పరిరక్షణ ప్రజా ఉద్యమంగా రూపు దాల్చాలి

పాలన, న్యాయ వ్యవహారాల్లో మాతృభాషనే వినియోగించాలి... ఇంట్లో అమ్మ భాష మాట్లాడుకోవాలి... జానమద్ది హనుమచ్ఛాస్త్రి శత జయంతి సందర్భంగా పురస్కారాల ప్రదానం






**కడప కార్పొరేషన్, నవంబర్ 2 ప్రభాతవార్త:**
మాతృభాష పరిరక్షణ కేవలం పుస్తకాలు రాయడం, అవార్డులు ఇవ్వడం లేదా కార్యక్రమాలు నిర్వహించడంతోనే సాధ్యం కాదని, అది ప్రజా ఉద్యమంగా రూపు దాల్చాలని భారతదేశ గౌరవ 13వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు ఉద్ఘాటించారు. బ్రౌన్ శాస్త్రిగా సుపరిచితులైన దివంగత డా. జానమద్ది హనుమచ్ఛాస్త్రి శతజయంతి సందర్భంగా కడపలోని సి.పి.బ్రౌన్ స్మారక గ్రంథాలయ ప్రాంగణంలో ఆదివారం జరిగిన జానమద్ది స్మారక పురస్కారాల ప్రదానోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా శ్రీ వెంకయ్య నాయుడు మాట్లాడుతూ, మాతృభాష పరిరక్షణ అంటే భావితరాలకు అమ్మభాషలోని మాధుర్యాన్ని అందించడమేనని స్పష్టం చేశారు. ఇందుకోసం తెలుగు భాషా ప్రేమికులు, సాహితీ వేత్తలు అందరూ పిల్లలకు సులభంగా తెలుగు నేర్పించే సృజనాత్మక పద్ధతుల్ని అన్వేషించాలని ఆయన పిలుపునిచ్చారు. మాతృభాషకు సేవలు అందించిన వారికి పురస్కారాలను అందించడం ఆనందంగా ఉన్నప్పటికీ, ప్రతి ఒక్కరూ ముందుగా మనదైన అమ్మ భాషను ప్రేమించి, పట్టు సాధించాలి అని ఆయన ఉద్బోధించారు. మాతృభాషను కాపాడుకునేందుకు ప్రాథమిక విద్య మాతృభాషలో అందించడం, పరిపాలనా భాషగా ప్రాధాన్యత ఇవ్వడం, న్యాయస్థానాల కార్యకలాపాలు మాతృభాషలోనే సాగడం, ఉన్నత విద్యలో స్వదేశీ భాషల వినియోగం పెంచడం, ఇళ్లలో కుటుంబ సభ్యులతో మాతృభాషలోనే మాట్లాడటం అనే ఐదు అంశాలపై దృష్టి సారించాలని శ్రీ వెంకయ్యనాయుడు గారు నొక్కి చెప్పారు. తెలుగు వాడు కాకపోయినా తెలుగు భాషకు ఎనలేని సేవలు అందించిన శ్రీ చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ స్మృతికి నివాళులు అర్పించారు. జానమద్ది హనుమచ్ఛాస్త్రి చేపట్టిన గ్రంథాలయ యజ్ఞం మహోన్నతమైనదని ఆయన కొనియాడారు. వారసత్వం అంటే కేవలం ఆస్తులు లేదా పదవులు కాదని, ఇలాంటి మంచి కార్యక్రమాల్ని చేపట్టడమే నిజమైన వారసత్వమని ఆయన పేర్కొన్నారు. గ్రంథాలయ నిర్వహణలో ఎంతో చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారంటూ శ్రీ జానమద్ది హనుమచ్ఛాస్త్రి కుమారుడు శ్రీ జానమద్ది విజయభాస్కర్‌ని అభినందించారు. "మన ఆట, మన పాట, మన భాష, మన యాస, మన గోస, మన కట్టు, మన బొట్టు, చివరకు మన తిట్టు సహా సంప్రదాయాలను పునరుజ్జీవం పోసుకోవలసిన అవసరం ఉంది" అని శ్రీ వెంకయ్య నాయుడు స్పష్టం చేశారు. నాటక రంగానికి సేవలు అందించిన డా. గుమ్మడి గోపాలకృష్ణ, పంచ సహస్రావధాని డా. మేడసాని మోహన్, సాహిత్యవేత్త శ్రీ రేవూరు అనంత పద్మనాభ రావు, 20 లక్షల పుస్తకాలతో గ్రంథాలయాన్ని నిర్వహిస్తున్న శ్రీ అంకె గౌడ గారికి పురస్కారాలు ప్రదానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఊరిలో గ్రంథాలయం, దేవాలయం, సేవాలయం (స్వచ్ఛంద సేవా సంస్థ) ఏర్పడాలన్నది తన ఆకాంక్ష అని, ప్రజలు ఈ దిశగా చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప (న్యాయమూర్తి), ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి (సాహితీవేత్త), డా. శ్రీధర్ చెరుకూరి (జిల్లా కలెక్టర్), ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ (ఉపకులపతి, యోగివేమన విశ్వవిద్యాలయం), శ్రీ జానమద్ది విజయభాస్కర్ (సాహితీ పీఠం మేనేజింగ్ ట్రస్టీ), పట్టణ ప్రముఖులు, జానమద్ది కుటుంబ సభ్యులు, భాషా ప్రేమికులు, సాహితీవేత్తలు, పాల్గొన్నారు.

## గంగమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు



**లక్కిరెడ్డిపల్లి; నవంబర్ 02 ,ప్రభాతవార్త**
మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసి ఉన్న గంగమ్మ జాతర ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు గంగమ్మ జాతర ముగిసి వారం రోజులు అవుతున్న గంగమ్మ ఆలయానికి భక్తులు దండోపదండాలుగా వచ్చి అమ్మవారిని దర్శించుకుని బోనాలు మొక్కుబళ్లు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు ఆలయ గ్రేడ్ 1 కార్య నిర్వహణ అధికారి శ్రీనివాసులు వచ్చిన భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు. అనంతరం కూలైన్లలో భక్తులు కిక్కిరిశారు. ఆలయ అర్చకులు చెల్లు దినేష్ యాదవ్ గంగరాజు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి వచ్చిన భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించి తీర్థప్రసాదాలను అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పురాతన ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా - సాయి లోకేష్



**సిద్ధవటం నవంబర్ 2 ప్రభాతవార్త**
పురాతనమైన ఆలయాల అభివృద్ధి కొరకై కృషి చేస్తానని సిద్ధవటం సిద్ధులు తపస్సు చేసిన మహా పుణ్యక్షేత్రం జ్యోతి సిద్దేశ్వర ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా అని అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షులు సాయి లోకేష్ తెలిపారు మండలంలోని శ్రీశైల దక్షిణముఖ ద్వారంగా పేరుగాంచిన జ్యోతి సిద్దేశ్వర ఆలయాన్ని ఆదివారం అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షులు సాయి లోకేష్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురాతన ఆలయాల అభివృద్ధి కొరకు కూటమి ప్రభుత్వం దృష్టి సాదిస్తుందని శ్రీశైల దేవస్థానానికి దక్షిణ ముఖద్వారంగా పేరుగాంచిన జ్యోతి సిద్దేశ్వర ఆలయం శిధిలావస్థకు చేరుకుందని కొంతమంది పాలకులు మాటలు తప్ప ఆలయ అభివృద్ధికి కృషి చేపట్టలేదన్నారు. మన రాష్ట్రంలోనే జ్యోతి లింగం, అమ్మవారి యొక్క శక్తిపీఠం రెండు కలిపి ఉన్న ఒకే ఒక్క ప్రాంతం భారతదేశంలో శ్రీశైలభ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానమని అనుసంధానంగా ఉన్న జ్యోతి దేవాలయాన్ని ఏడాదిలోపే అభివృద్ధి చేస్తామని కూటమి ప్రభుత్వం వచ్చాక పురాతన ఆలయాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఆలయ అభివృద్ధికి కావాల్సి న నిధులు సమకూరుస్తామని ఆలయ భూములు దాదాపు,60 ఎకరాలు పైబడి అన్యాక్రాంతం అయినట్లు గ్రామస్తులు తెలిపారని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి భూములు రీ సర్వే చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమం అన్నమయ్య జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు సురేష్ టిడిపి మండల మాజీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి, ఒంటిమిట్ట మండల బిజెపి అధ్యక్షులు భానుచందర్, మామిడి వెంకట రమణారెడ్డి, రాజారెడ్డి, కాకర్ల భాస్కర్‌రెడ్డి, మంగేరి సుబ్రహ్మణ్యం పాల శ్రీనివాసులు గజ్జల రవిశంకర్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు

## షూటింగ్ బాల్ పోటీలకు విద్యార్థి ఎంపిక



**నిమ్మనపల్లి నవంబర్ 2 ప్రభాతవార్త**
ఏమనిపల్లి మండలంలోని మోడల్ స్కూల్లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విక్రాంత్ జాతీయ బాల్ షూటింగు ఎంపిక అయినట్లు ప్రిన్సిపాల్ ప్రియదర్శిని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అక్టోబర్ లో కర్నూల్ లో జరిగిన ఎనిమిదవ రాష్ట్రస్థాయి ఛాంపియన్ షిప్ లో అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 7న జరిగే యూపీలోని ఘజియాబాద్ లో 49 వ జాతీయ షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా పిఎటి మాస్టర్ మణికుమార్ ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

రాయచోటి భద్రకాళి స్వామికి

## వెండి బిస్కెట్ బహుమానం




**రాయచోటి, నవంబర్ 02, ప్రభాతవార్త**
రాయచోటి భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయానికి కర్ణాటక, బెంగళూరు నివాసి వీరప్ప కొట్రప్ప 1 కేజీ వెండి బిస్కెట్ బహుమానంగా ఆలయ కార్యనిర్వాహ ణాధికారి డి.వి. రమణారెడ్డికు అందజేశారు. ఆలయ అర్చకులు వీరప్పకు అర్చనలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి డి.వి. రమణారెడ్డి ఈ కార్యక్రమాన్ని వివరించారు. భక్తులు, స్థానికులు ఆయన సేవకు కృతజ్ఞతలు తెలిపారు.

## వైఎస్ఆర్ పుణ్యమే.. వెలిగల్లు ప్రాజెక్టు



**గాలివీడు, నవంబర్ 2(ప్రభాతవార్త):**
వెలిగల్లు ప్రాజెక్టు వైఎస్ఆర్ పుణ్యమేనని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం గాలివీడు మండలం ఎగువగొట్టివీడు, గాలివీడు గ్రామాల ప్రజలు, వైసీపీ కార్యకర్తలు, నాయకులతో నిర్వహించిన రచ్చబండ - కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో స్థానిక నాయకులతో కలిసి శ్రీకాంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెలిగల్లు నుంచి సాగునీరు, తాగునీరు అందుతోందంటే దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పుణ్యమేనన్నారు. జలయజ్ఞంలో భాగంగా రాష్ట్రంలో మొట్టమొదటగా ప్రారంభించిన ప్రాజెక్టు వెలిగల్లు ప్రాజెక్టు అని, అలాంటి ప్రాజెక్టుకు జగన్ హయాంలో వైఎస్ఆర్ జలాశయం అని పేరు పెడితే కూటమి ప్రభుత్వం ఆ ప్రాజెక్టుకు వైఎస్ఆర్ పేరును తొలగించారన్నారు. తండ్రి వైఎస్ఆర్ ప్రాజెక్టు నిర్మాణం చేపడితే కుమారుడు వైఎస్ జగన్ మిట్ట గ్రామాలకు సాగునీరు అందించే పనులకు శ్రీకారం చుట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కాలేటి వాగు ప్రాజెక్టు పనులను గత ప్రభుత్వ హయాంలో 50 శాతం మేర పూర్తయిన పనులను ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ స్టేట్ లీగల్ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ జల్లా సుదర్శన్‌రెడ్డి, మండల కన్వీనర్ మిట్టపల్లె యదుభూషణ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మిట్టపల్లె మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మీదేవమ్మ, సీనియర్ నాయకులు ఎస్కె ఖాదర్‌మొహిద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగభూషణ్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రమేష్‌రెడ్డి, ఎంపీటీసీ సరస్వతి, గోపిరెడ్డి, విశ్వనాథరెడ్డి, సుధాకర్‌రెడ్డి, నిజాముద్దీన్, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి పరశురామ్, మండల యూత్ లీడర్ వెంకటరమణారెడ్డి, నాగభూషణనాయుడు, గంగాధర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ




**బద్వేలు అర్బన్ ,నవంబర్ 2 ప్రభాతవార్త**
మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఎమ్మెల్యే డాక్టర్ సుధ ఆధ్వర్యంలో ఆదివారం రచ్చబండ కోటి సంతకాల ప్రజా ఉద్యమం కార్యక్రమం నిర్వహించారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు బద్వేల్ మండలం, కోన సముద్రం పంచాయతీ, జోగి గారి పల్లె గ్రామం నందు నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ గురించి ప్రజలలో చైతన్యం తెచ్చే విధంగా తీసుకువెళ్లాలన్నారు. ఇప్పటికే నియోజకవర్గం లోని అన్ని మండలాలు పంచాయితీలో సంతకాల సేకరణ కార్యక్రమం నాయకులు కార్యకర్తలు చక్కగా నిర్వహిస్తున్నారన్నారు. కార్యక్రమం లో నాయకులు కార్యకర్తలు అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కోటి సంతకాల ప్రజా ఉద్యమానికి మద్దతుగా సంతకాలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణ వలన కలిగే నష్టాన్ని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ మండలం మండల మండల ప్రెసిడెంట్ మల్లేశ్వర్ రెడ్డి, జడ్పిటిసి పోల్ రెడ్డి, ఎంపీపీ రామ సుబ్బారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, సర్పంచ్ జయ సుబ్బారెడ్డి, కుప్పల రమణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్ లక్ష్మిరెడ్డి, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో::**
బద్వేలు నియోజకవర్గంలోని బద్వేల్ మున్సిపాలిటీ 27వ వార్డ్‌లో ఆదివారం కోటిసంతకాల సేకరణ కార్యక్రమాన్ని మునిసిపల్ చైర్మన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి సంతకం చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రజా వైద్య వ్యవస్థను ప్రైవేట్ చేతుల్లోకి వెళ్లనివ్వకూడదు. ప్రజా వైద్యాన్ని బలహీన పరచడం, ప్రైవేట్ కాపిటలిస్టుల చేతుల్లోకి నెట్టడం చంద్రబాబు లక్ష్యమని వ్యాఖ్యానించారు.. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా గత ప్రభుత్వంలో అప్పటి సీఎం వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో 17 వైద్య కళాశాలలకు అనుమతులు తీసుకువచ్చారని గుర్తు చేశారు. పేద విద్యార్థులకు వైద్య విద్యను చేరువ చేయడమే లక్ష్యంగా వైద్య కళాశాల నిర్మాణాలు చేపడితే.. వాటిని కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలని చూడడం సిగ్గుచేటన్నారు. వైద్య విద్య అభ్యసించాలనుకునే విద్యార్థుల కోసం చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు విభాగ కార్యదర్శి పంగచెన్న కృష్ణారెడ్డి, 27,వార్డ్ కౌన్సిలర్ రామదేవి 32, వార్డ్ కౌన్సిలర్ బండి చెన్నయ్య 27 వార్డ్ ఇంచార్జ్ చెన్నాయ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి సుబ్బారెడ్డి ,రమణారెడ్డి గుర్రంపాటి కృష్ణరెడ్డి ఓబులేసు, బ్రహ్మయ్య గోపాల,వెంకటసుబ్బయ్య మురళి, రంగారెడ్డి, శ్రీను, గంగాదేవి, లక్ష్మయ్య , సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిశాలలో భక్తీ శ్రద్ధలతో గౌరీదేవి పూజలు



**వేంపల్లె: నవంబర్ 02:(ప్రభాత వార్త**
కార్తీకమాసం సందర్భంగా వేంపల్లెలోని 121 సంవత్సరాలు చరిత్ర గల శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి నేతృత్వంలో కార్తీకమాసం పూజలు ఘనంగా నిర్వహించామని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్,ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగ్యేశ్వరమ్మ తెలిపారు. కార్తీకమాసం పూజా కార్యక్రమాల్లో భాగంగా మాట్లాడుతూ మహిళా మండలి ఆధ్వర్యంలో అమ్మవారిశాలలో ఆదివారం గౌరిదేవిని కొలువుతీర్చి పూజా కార్యక్రమాలు నిర్వహించామన్నారు.క్షీరాబ్ధి ద్వాదశి పురస్కరించుకుని తులసి కోట ఏర్పాటు చేసి తులసి పూజ నిర్వహించామన్నారు. ఆలయంలో వాసవి మాతకు నేతృత్వంలో ఉదయాన్నే మూలవిరాట్ వాసవి మాతకు అభిషేకం,విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. వాసవి మాతకు విశేష అలంకారం చేసి భక్తులకు దర్శనభాగ్యం కల్పించామన్నారు. దీపాలతో గౌరీదేవికి హారతులు పట్టారు. లలితా సహస్ర నామాలు, గౌరీదేవి అష్టోత్తరాలు పఠించారు.అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు మిట్టా మోహన్ రావు, మహిళా మండలి సభ్యులు, ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, వాసవి కల్యాణ మండపం, అవోపా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## గోపిదిన్నిలో అయ్యప్ప స్వామి అంబలం పూజ



**తంబళ్లపల్లె నవంబర్ 2 ప్రభాతవార్త ః**
తంబళ్లపల్లె మండలం గోపి దిన్నె పంచాయతీ కొత్తపల్లెలో అయ్యప్ప స్వామి అంబలం పూజ భక్తిశ్రద్ధలతో అయ్యప్ప భక్తులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం రాత్రి నారాయణరెడ్డి దంపతులు అయ్యప్ప స్వామి అంబలం ఏర్పాటు చేసి స్వామికి మల్లయ్య కొండ అర్చకులు మల్లికార్జున స్వామి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, పంచామృతాభిషేకం, ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. అనంతరం మండలంలోని అయ్యప్ప మాల దీక్ష చేపట్టిన అయ్యప్ప భక్తులు అయ్యప్ప స్వామి కీర్తనలు ఆలాపనతో పాటు అయ్యప్ప భజనలు, కోలాటాలు చేపట్టారు. అనంతరం మండలంలోని సుదూర ప్రాంతాల నుండి వచ్చిన అయ్యప్ప భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం జరిగింది.

# రైతులను నట్టేట ముంచిన ఉల్లి

**దువ్వూరు, నవంబర్ 02, ప్రభాతవార్త:**
మండల పరిధిలో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో సాగు చేసిన ఉల్లి, కేపీ ఉల్లి రకాలు సాగు చేసిన రైతులు పూర్తిగా నట్టేట మునిగిపోయాయని చెప్పవచ్చును. ఖరీఫ్ సీజన్‌లో పెద్ద బళ్ళారి రకం ఉల్లి పంటను సుమారు రెండు వేల ఎకరాల్లో రైతులు సాగు చేశారు. రామాపురం, గొల్లపల్లె, మూడిళ్లపల్లె, చిన్నసింగన పల్లె తదితర గ్రామాల్లో ప్రతిరోజు వాడుకకు ఉపయోగించే ఉల్లి గడ్డలను సాగు చేశారు. అయితే దిగుబడి వచ్చే సమయంలో క్వింటాల్ 1500 రూపాయలు ఉన్న ధర 1000కి పడిపోయింది. దీంతో కొనే నాథుడు కూడా కరువయ్యారు. కర్నూలు జిల్లాలో కూడా ఈ ఉల్లి రకం పరిస్థితి అలాగే ఉండగా అప్పట్లో ప్రభుత్వం క్వింటాలకు 1200రూపాయలు చెల్లిస్తామని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. అలాగే ఉల్లి సాగు చేసిన రైతులకు కర్నూలు జిల్లాలో హెక్టారుకు 50వేల రూపాయలు డబ్బులు అందజేస్తామని కూడా ప్రకటించారు. అక్కడ ఆ రెండు హామీలు నెరవేరాయో లేదో తెలియదు కానీ ఇక్కడ ఉల్లి రైతులకు ఏ హామీ కూడా ఇంత వరకు లేదు. కడప జిల్లాలో కూడా మైదుకూరులో ఉల్లి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు. అయితే ఆ దిశగా ప్రయత్నాలే జరగలేదు. అలాగే కర్నూలు జిల్లాకు ప్రకటించిన హెక్టారుకు 50వేల రూపాయలు కడప జిల్లాకు వర్తింపచేయాలని పలువురు రైతు సంఘాల నాయకులు, రాజకీయ పార్టీల నాయకులు కోరారు. అయితే ఆచరణలో మాత్రం ఇంతవరకు జరగలేదు. ప్రస్తుతం 1000ఎకరాల్లో ఆ రకం ఉల్లి పంట భూమి పైన ఉంది. దానిని తొలగించేందుకు రైతులు ప్రయత్నం చేసిన అది పనికి రాకుండా పోతున్నాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు భూమిలో తేమ శాతం ఎక్కువగా ఉండటంతో ఉల్లి గడ్డలు కుళ్లిపోయి ఉన్నాయి. వ్యాపారస్తులు మాత్రం సరుకు సక్రమంగా ఉంటే క్వింటాలు 1200 రూపాయలతో కొనుగోలు చేస్తామని చెబుతున్నారు. అయితే వాటిని తీసి పక్కన ఉంచగానే ఉల్లి దెబ్బతినే విధంగా తయారవడంతో రైతుల పొలం మీదనే వదిలేస్తున్నారు. వర్షాలకు తేమ శాతం పెరగడంతో ఈ విధంగా ఉంటుంది. పూర్తిగా ఇళ్లలో వాడే ఉల్లిగడ్డలను సాగు చేసిన రైతులు 100కు 100శాతం నష్టపోయారని చెప్పవచ్చు. ఇక విదేశాలకు ఎగుమతి అయ్యే కేపీ ఉల్లి రకం పంటను సాగుచేసిన రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉంది. నెల రోజుల క్రితం విత్తనాలు చల్లగా వర్షం రావడం కొట్టుకుపోవడం ఇప్పటికే రెండు సార్లు ఆ విధంగా చేశారు. ఇంకా కొంత మంది రైతులు మూడవ సారి కూడా సాగు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఏదిఏమైనా ప్రభుత్వం ఉల్లి రైతుకు గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఉంటే ఒక రకంగా ప్రయోజనకరంగా ఉండేది. ఆ హామీ నెరవేరలేదు. అలాగే కర్నూలు జిల్లాలో ప్రకటించిన విధంగా కడప జిల్లాలో కూడా 50 వేల రూపాయలు హెక్టారుకు ఇస్తే కొద్ది మేర ఆర్థికంగా వెసులుబాటు ఉంటుంది. ఆ రెండు చర్యలు లేకపోవడంతో ఉల్లి రైతులు దిగాలుగా ఉన్నారు. ఈ ఏడాది భారీ వర్షాలు, గిట్టుబాటు ధర లేకపోవడంతో ఏపీ ఉల్లి రైతులకు శాపంగా మారాయని చెప్పవచ్చు.



## మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలి

**పులివెందుల , నవంబర్ 2 , ప్రభాత వార్త :**
విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని, విద్యార్థులపై చిన్న చూపు తగదని నిరక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం ఉదయం పట్టణంలోని ఎస్టీ బాలికల, ఏపీ టీ డబ్ల్యూ ఆర్ బాలుర హాస్టల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా తమ మెనూ ప్రకారం ఆహారం అందించలేదని అంతేకాకుండా తక్కువ మోతాదులో ఆహారాన్ని ఇస్తున్నారని, త్రాగునీరు కూడా మంచిగా లేవని ఎమ్మెల్సీ దృష్టికి విద్యార్థులు తీసుకువెళ్లారు. దీనికి ఆయన స్పందిస్తూ విద్యార్థులపై చిన్న చూపు ఎందుకని ఎస్టి హాస్టల్ వార్డెన్ పై మండిపడ్డారు. హాస్టల్ లో వసతి, వంట గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేద విద్యార్థులకు మంచి ఆహారాన్ని అందించాలన్న లక్ష్యంతో ముందుకు వెళుతుంటే అధికారులు మాత్రం నిరక్ష్యం వహిస్తున్నారన్నారు. పద్ధతి మార్చుకోకపోతే చర్యలు తప్పవు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మైసూరా రెడ్డి, రమణారెడ్డి పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి

## నాగులకు విశేష పూజలు



**బద్వేలు అర్బన్,నవంబర్ 2, ప్రభాతవార్త**
కార్తీక మాసం ఆదివారం పురస్కరించుకుని పట్టణంలోని పోరుమామిళ్ల రోడ్డులో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద ఉన్న వెలసిన నాగులకు మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి తమ భక్తిని చాటుకున్నారు. ఈ పూజల భాగంగా అక్కడే ఉన్న బోరింగ్ వద్ద చన్నీటి స్నానం ఆచరించి నాగులకు దారం చుట్టి ఆపై పసుపు కుంకుమ చల్లి అనంతరం పాలతో అభిషేకం చేశారు .నాగుల వద్ద చలిపిండి నువ్వు పిండి సోద్దులు కోరుకున్నారు.అమ్మ మమ్ము కాపాడమంటూ పలువురు మహిళలు వేడుకున్నారు. అనంతరం పలువురు మహిళలు మాట్లాడుతూ నాగులకు పూజలు చేయడం వలన సర్పదోషాలు తొలగిపోతాయి, ఆరోగ్యం, సంపద, జ్ఞానం, కుటుంబ సౌఖ్యం లభిస్తాయి అని నమ్మకం. నాగపూజ ద్వారా దీర్ఘకాలిక వ్యాధులు తగ్గడం, నాగదోష నివారణ జరగడం వంటి ఉపయోగాలు ఉంటాయని పండితులు చెబుతారన్నారు. నాగులకు పూజలు చేయడం వలన, నాగదోషం మరియు ఇతర దోషాలు తొలగిపోతాయని నమ్మకం.అలాగే సర్వరోగాలు తొలగిపోయి సౌభాగ్యం కలుగుతుంది. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు ఉపశమనం పొందుతారు. రక్షణ: నాగదేవతల ఆశీర్వాదంతో రక్షణ లభిస్తుందనీ తమ నమ్మకం అన్నారు



## పీలేరు రెవెన్యూ డివిజన్ సాధనే అందరి లక్ష్యం

**పీలేరు, నవంబర్ 2 ప్రభాతవార్త:**
పీలేరు రెవెన్యూ డివిజన్ సాధనే అందరి లక్ష్యంగా ఉండాలని పీలేరు న్యాయ వాదుల సంఘం నాయకులు తెలిపారు. ఆదివారం స్థానిక నాలుగు రోడ్ల కూడ లిలో పీలేరు రెవెన్యూ డివిజన్ సాధన సమితి కన్వీనర్ ఎన్. సుధాకర్ బాబు ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష ఆదివారం నాలుగవ రోజుకు చేరుకుం ది. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ పీలేరును రెవెన్యూ డివిజ న్ చేయడానికి అన్ని అర్హతలు, సౌకర్యాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం మదన పల్లి జిల్లా కేంద్రంగా ప్రకటన చేయడంతో పాటు పీలేరు రెవెన్యూ డివిజన్ ఏ ర్పాటు విషయంలోనూ సానుకూలంగా స్పందించాలని కోరారు. ఉమ్మడి చిత్తూ రు జిల్లాలో పీలేరు అన్ని ప్రధాన పట్టణ కేంద్రాలకు సమాన దూరంలో ముఖ్య కేంద్రంగా ఉందని చెప్పారు. అంతేకాకుండా ఇక్కడ రెండు జాతీయ రహదారు లు, రైల్వే సౌకర్యం కూడా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు బీసీ పురు షోత్తం రెడ్డి, న్యాయవాదులు చంద్రశేఖర్ రెడ్డి, చిన్న రెడ్డప్ప, రవీంద్రరెడ్డి, పివి రమణ, వేణు, ఇతర న్యాయవాదులతో పాటు డాక్టర్ మల్లికార్జున, వైయస్ఆర్టి యుసి నాయకులు చిన్న ఎల్లప్ప, వైకాపా నాయకులు షాకీర్ తదితరులతో పా టు ఎమ్.డి.పి.ఎస్ నాయకులు ముల్లంగి చంద్రయ్య, బాస్ నాయకులు పాలకుంట శ్రీనివాసులు, మాల మహానాడు ఐక్యవేదిక నాయకులు గుర్రం నారాయణ, మాల మహానా డు నాయకులు తుమ్మల ధరణి కుమార్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి సుంకర చక్రధర్, ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమృత్ తేజ, డిబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బద్దె. భాను ప్రకాష్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు సాయి సంపత్, వైయస్సార్ ఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షులు మాలతోటి నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.